రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు :
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
ఛీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 66 | గురువారం 3 - 4 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 66 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 3 THURSDAY APRIAL 2025 PAGES : 8 Rs :2-00

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు...



అమరావతి :ఇటీవల ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఇవాళ నాగబాబు ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. ఏపీ శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు... నాగబాబుతో ప్రమాణ స్వీకారం చేయించారు. మండలి చైర్మన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, జనసేన నేతలు హాజరయ్యారు. శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని... భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతా నని... అంటూ నాగబాబు ప్రమాణం చేశారు. అనంతరం నాగబాబు సతీసమేతంగా ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. నాగబాబు, పద్మజ దంపతులు సీఎం కార్యాలయానికి వెళ్లి చంద్రబాబుకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు... నాగబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. నాగబాబుకు శాలువా కప్పి, వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు.

## సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రారంభమైన టీటీడీ సమావేశం

అమరావతి :సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన టీటీడీ సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు,ఈఓ శ్యామలరావు, జేఈవో వెంకన్న చౌదరి తదితర అధికారులు హాజరయ్యారు. వేసవి దృష్ట్యా తిరుమలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చంద్రబాబు పలు సూచనలు చేయనున్నారు. తిరుమలలో పెండింగ్ అంశాలపై చర్చించనున్నారు. సీఎం చంద్రబాబు టీటీడీ పూర్తిస్థాయి ప్రక్షాళన, అభివృద్ధి తో పాటు.... తిరుమల పవిత్రత పెంపుదలపై సమీక్ష నిర్వహించనున్నారు. ఈ మేరకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఏఐ టెక్నాలజీ తో శ్రీవారి దర్శనం, వసతి తదితర సదుపా యాల కల్పన, అన్యమత ఉద్యోగులను ప్రభుత్వశాఖలకు బదిలీ చేయడం... దేశ, విదేశాల్లో శ్రీవారి ఆలయాలు నిర్మాణం... గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారం జరిగిన నిధులు కేటాయింపులు... ఏళ్ల తరబడి పాతుకు పోయిన అధికారులు బదిలీలు తదితర కీలక అంశాలను తాము ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళతామని బీఆర్ నాయుడు వివరించారు.

## తప్పుడు ప్రచారాలు చేస్తే సహించను...

# రెడ్ బుక్ లోకి ఎక్కిస్తా: మంత్రి లోకేశ్



అమరావతి: సీఎం చంద్ర బాబునాయుడు చెప్పిన పీ4 విధానానికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్స్ నాంది కాబో తున్నా యని, పేదరికం లేకుండా చేయ డంలో ఇదొక ముఖ్య మైన అడు గు కాబోతోందని రాష్ట్ర వి ద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నా రు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజ కవర్గం పిసిపల్లి మండలం దివాకర పురంలో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటు చేయ నున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటుకు మంత్రి లోకేశ్ బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ప్రసంగించారు.

**నైపర్ గడ్డితో గ్యాస్**

ఎటువంటి నీటివసతి లేని మెట్టప్రాంతంలోని రైతులకు ఈ ప్లాంట్స్ ద్వారా పెద్ద ఎత్తున మేలు జరుగుతుంది. నైపర్ గడ్డితో గ్యాస్ తయారు చెయ్యబోతున్నారు. ప్రభుత్వ భూములకు 15 వేలు, రైతుల భూములకు రూ. 31 వేలు కౌలు కూడా ఇవ్వబోతున్నారు. రైతులే గడ్డి పెంచి ఇస్తే టన్నుకు నిర్ణీత ధర చెల్లిస్తారు. రిలయన్స్ సంస్థ ఏర్పాటు

3వ పేజీలో

# లోక్‌సభలో వక్ఫ్ బిల్లుపై వాడీవేడిగా చర్చ...

## విపక్షాలకు దీటుగా బదులిచ్చిన అమిత్ షా



3వ పేజీలో

న్యూఢిల్లీ : వక్ఫ్ చట్ట సవరణ బిల్లు-2025ను కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశపె ట్టింది. ఈ కీలక బిల్లుపై లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా సభలో చర్చకు అనుమ తించారు. విపక్ష సభ్యుల అభ్యంతరాలు... కేంద్ర హోంమంత్రి అమిత్ షా దీటైన సమాధానాలు... లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా రూలింగ్స్ తో చర్చ వాడీవేడిగా సాగు తోంది. చర్చ సందర్భంగా రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీకి చెందిన ఎన్.కె. ప్రేమచందన్ ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవనెత్తుతూ, ఇక్కడ (లోక్ సభలో) ఒరిజినల్ బిల్లుపై చర్చించడం లేదని ఆక్షేపించారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీకి బిల్లులో కొత్త నిబంధనలను చేర్చే అధికారం ఉందా? అని ప్రశ్నించారు.రూల్ 81ని సస్పెండ్ చేయకపోతే లోక్‌సభకు కూడా కొత్త నిబంధనలను చేర్చే అధికారం లేదని ఆయన వాదించారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ సవరణలను సిఫార్సు చేయగలదు కానీ నేరుగా కొత్త నిబంధనలను చేర్చలేదని ప్రేమచందన్ స్పష్టం చేశారు.దీనికి సమాధానంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకుంటూ, ప్రతిపక్షాల డిమాండ్ మేరకే బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపామని గుర్తు చేశారు.

# క్లైమాక్స్‌కు తెచ్చారు, నేనే వస్తున్నా

## జగన్ కీలక నిర్ణయం..



అమరావతి: మాజీ సీఎం జగన్ రాజకీయ ంగా కీలక ప్రకటన చేసారు. కూటమి ప్రభుత్వం పార్టీ నేతల వేధింపుల పైన జగన్ తీవ్రంగా స్పందించారు. తాజాగా జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. మెజార్టీ సీట్లు సాధించామని చెప్పుకొచ్చారు. ఇందుకు కారణమైన పార్టీ కేడర్ కు సెల్యూట్ చేసారు. అధికారంలో ఉన్న సమయంలో కోవిడ్ వంటి కారణాలతో కార్యకర్తలకు చేయాల్సి నంత చేయలేకపోయానని చెప్పుకొచ్చారు. కానీ, ఇక నుంచి తానే స్వయంగా రంగంలో నిలుస్తానని జగన్ వెల్లడించారు.

**కేడర్ కు సెల్యూట్ :**మాజీ సీఎం జగన్ కార్యకర్తలకు స్పష్టమైన హామీ ఇచ్చారు. అధికారంలో ఉన్న సమయంలో కార్య కర్త లకు చేయాల్సినంత చేయలేకపో యానని అంగీకరించారు. జగనన్న 2.0 దీనికి భిన్నంగా ఉంటుందని.. కార్యకర్తల కోసం గట్టిగా నిలబడతానని జగన్ హామీ ఇచ్చారు. ఇక నుంచి తానే కార్యకర్తలతో మమేకం అయ్యేందుకు వస్తున్నానని వెల్లడించారు. కార్యకర్తకు అన్యాయం జరిగితే పార్టీ అండగా నిలుస్తుందని ప్రకటించారు. స్థానిక సంస్థల పార్టీ ప్రతినిధులతో జగన్ ప్రత్యేకం గా భేటీ అయ్యారు. తాజా ఎన్నికల్లో ప్రభు త్వం బెదిరింపులకు దిగినా.. కేసులు పెట్టినా పార్టీ కేడర్ ఎన్నికల్లో చూపిన తెగువకు జగన్ హ్యాట్సాఫ్ చెప్పారు.

**జగనన్న 2.0 లో ఇక :** టీడీపీకి గెలిచే స్థానాలు లేకపోయినా.. దౌర్జన్యంగా గెలిచే ప్రయత్నాలు చేసిందని జగన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. మొత్తం 50 చోట్ల ఎన్నికలు జరిగితే 39 స్థానాలు వైసీపీ గెలిచిందని చెప్పుకొ చ్చారు. పోలసులను అడ్డుపెట్టి భయాం దోళ నల నడుమ ఎన్నికలు నిర్వహించాలని టీడీ పీ చూసిందని జగన్ పేర్కొన్నారు. చంద్ర బా బు ప్రజలకు ఇచ్చిన 143 హామీలు అమ లు చేయకుండా మోసం చేసారని ఆరోపిం చారు. చంద్రబాబు మోసం క్లైమాక్స్ దశకు వచ్చిందని.. ప్రజల్లో ఎప్పుడూ లేని వ్యతిరేకత కనిపిస్తోందని వివరించారు. వి శాఖలోనూ బలం లేకపోయినా అవిశ్వాసం పెట్టి అక్ర మంగా కార్పోరేషన్ దక్కిం చుకో వాల ని కుటిలప్రయత్నాలుచేస్తున్నారనిమం డిపడ్డారు.

**అండగా నిలుస్తాం :** కుప్పం నియోజ కవర్గంలోనూ ఇదే రకంగా దౌర్జన్యాలు చేసారని జగన్ చెప్పుకొచ్చారు. కుప్పం లో కోరం లేకపోయినా గెలిచినట్లు ప్రకటిం చుకున్నారని చెప్పారు. చంద్రబాబు తాజాగా పీ-4 అనే కొత్త మోసానికి తెర తీసారని ఆరోపించారు. పథకాల అమలు గురించి అడుగుతారని.. అప్పుల విషయం లో అబ ద్దాలు చెబుతున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజులు తిరిగి వైసీపీవే నని జగన్ స్పష్టం చేసారు. జగన్ 2.0 మాత్రం కార్యకర్తలు కోరుకున్న విధంగా ఉంటుందని వెల్లడిం చారు. ఈ సారి కార్యకర్తల కోసం పార్టీ ఖచ్చితంగా నిలబడుతుందని జగన్ వెల్లడిం చారు. ప్రజలు ఇప్పటికే హామీ ల అమలు కోసం నిలదీస్తున్నారని.. వీళ్ల మోసాలు ఇక కొనసాగవని జగన్ స్పష్టం చేసారు.

# లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లు... విపక్షాలపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు

**వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన మంత్రి కిరణ్ రిజిజు**
**బిల్లులో లేని అంశాలను లేవనెత్తి ప్రజలను విపక్షాలు తప్పుదోవ పట్టించాయన్న మంత్రి**
**మైనారిటీల్లో అనవసర భయాలను సృష్టిస్తున్నారని మండిపాటు**



న్యూఢిల్లీ : వివాదస్పద వక్ఫ్ (సవరణ) బిల్లు ఎట్టకేలకు లోక్‌సభ ముందుకు వచ్చింది. విపక్షాల నిరసనల నడుమ బుధవారం మధ్యాహ్నం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం మంత్రి రిజిజు మాట్లాడుతూ... మంత్రి మండలి ఆమోదం తర్వాతే బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టినట్టు తెలిపారు. బిల్లుపై విపక్షాలు అనవసరంగా వదంతులు ప్రచారం చేశాయని ఆరోపించారు. బిల్లులో లేని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టించాయని మంత్రి విమర్శించారు. మైనారిటీల్లో అనవసర భయాలను సృష్టిస్తున్నారని, 1954లో మొదటిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. సవరణ బిల్లుతో ముస్లింలకు ఎలాంటి నష్టం ఉండబోదని కిరణ్ రిజిజు తెలిపారు. యూపీఏ అధికారంలో ఉంటే ఢిల్లీలోని కీలక స్థలాలు వక్ఫ్ సొంతం అయ్యేవని పేర్కొన్నారు. విలువైన భూములను కాంగ్రెస్ వక్ఫ్‌కు కట్టబెట్టిందని ఆరోపించారు. మసీదుల నిర్వహణపై ఈ చట్టం ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపబోదని స్పష్టం చేశారు. వక్ఫ్ చట్ట సవరణలపై ప్రజల అనుమానాలను నివృత్తి చేస్తామన్నారు.

# మధురవాడలో ప్రేమోన్మాది ఘాతుకం... హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి



విశాఖపట్నం: మధురవాడలో ఈ మధ్యాహ్నం ప్రేమోన్మాది ఘాతుకానికి పాల్పడ్డాడు. ఇక్కడి స్వయంకృషి నగర్ లో ప్రేమోన్మాది ఓ తల్లీకూతురుపై కత్తి దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో ఒక మహిళ మృతి చెందగా, ఆమె కుమార్తె తీవ్రంగా గాయపడింది. మధురవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నవీన్ అనే యువకుడు డిగ్రీ చదువుతున్న దీపిక అనే యువతి ఇంటికి వెళ్లి ఆమెపై కత్తితో దాడి చేశాడు. అడ్డుకోబోయిన దీపిక తల్లి లక్ష్మి (43)ని కూడా నవీన్ కత్తితో పొడవడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్రంగా గాయపడిన దీపికను స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు నవీన్ కోసం గాలిస్తున్నారు. ప్రేమ పేరుతో నవీన్ గత కొంతకాలంగా దీపికను వేధిస్తున్నాడని సమాచారం. దాడి జరిగిన వెంటనే నవీన్ పరారయ్యాడు. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.మధురవాడలో జరిగిన ఈ ప్రేమోన్మాది దాడి ఘటనపై హోంమంత్రి అనిత తీవ్రంగా స్పందించారు. విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చితో ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. యువతి తల్లి మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితురాలు దీపికకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రేమోన్మాదిని త్వరగా పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఆదేశించారు.

# ప్రనియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం

## ప్రజల సమస్యలే నాకు ప్రాధాన్యం... వేగేశన నరేంద్ర వర్మ



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 02 : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు వెంటనే పరిషరించే విదంగా చెర్యలు తీసుకోవాలని నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ అధికారులను ఆదేశించారు. బుదవారం "మన వార్డు మన ఎమ్మెల్యే" కార్యక్రమం లో బాగంగా నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మరాజు స్థానిక పట్టణంలోని 1వ వార్డులో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా పరిశీలించారు. అర్హత కలిగిన వారికి తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, పంపిణీకి వేగం చేకూర్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మురుగు నీటి కాలువలు మరియు డ్రైనేజీ కాలువలు నిండిపోయి సురక్షితంగా ప్రవహించని ప్రాంతాల్లో తక్షణ స్పందనతో శుభ్రపరిచేలా ఆదేశించారు. డ్రైనేజీ సమస్యలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నందున వెంటనే పరిష్కరించాలని అధికారులకు స్పష్టంగా తెలిపారు. చిరకాలంగా శ్రమిస్తున్న వార్డు రహదారుల సమస్యను గుర్తించి, వెంటనే మరమ్మతులు చేపట్టేందుకు సంబంధిత శాఖను ఆదేశించారు. అభివృద్ధికి వాహకంగా మారే రోడ్లపై పూర్తిస్థాయిలో ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు.



గునివిని గోపాల కృష్ణ రెడ్డి పక్షవాతం వచ్చి బాద పడుతన్న భాదితున్ని పరామర్శించి వేగేశన ఫౌండేషన్ ద్వారా రూ. 10,000/- (పదివేల రూపాయలు) ఆర్థిక సాహాయం చేసి వారికి పెన్షన్ ఇప్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యక్షంగా ప్రజల సమస్యలను విని, తక్షణమే చర్యలు తీసుకునే చొరవ అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమీషనర్ రఘునాథ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, మార్కెట్ యాడ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మందపాటి ఆంధ్రెయ, సోమాల ప్రసాద్, బీరం మరియమ్మ, చెన్నుపాటి హైమావతి,రమాదేవి, నజ్మ మరియు వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మా రాజు... అతడే వేగేశన నరేంద్రవర్మ రాజు

## శాసనసభ్యుని మానవత... ఓ చిన్నారిని దత్తత



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 02 : ప్రజలను పరామర్శించడానికి వెళ్లి ఏకంగా ఓ చిన్నారినే దత్తత తీసుకున్న ఘనుడు బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరెంద్రవర్మ అని ప్రసంశలవర్షం కురిపిస్థున్నాఎరు స్థానికులు. వివరాలోకి వెళితే "మన వార్డు మన ఎమ్మెల్యే" కార్యక్రమంలో బాగంగా బుదవారం స్థానిక ఒకటవ వార్డు బేతని కాలనీలో పర్యటనకు వెళ్లిన స్థానిక శాసన సభ్యులు వేగేశన ఓ కుటుంభాన్ని పలకరించే0దుకు వెళ్ళి ఆ పేద కుటుంభంలో చిన్నా భిన్నమైన ఆ కుటుంబంలో ఆ చిన్నారి కుటుంబ పరిస్థితి పై స్పందించారు ఐదేళ్ల చిన్నారి పరిస్థితిని చూసి చలించి పోయారు, ఈ పాపను తాను దత్తత తీసుకుంటే ఎలా ఉంటుందనే విషయాన్ని ఆవిష్కృతం చేసి అక్కడికక్కడే తన ఆలోచనను అమలు చేసేశారు. ఈ రోజు నుండి ఈ పాప మొత్తం బాధ్యత తాను తీసుకుంటానని వెల్లడించారు. మానవత్వం పరిమళించి ఎమ్మెల్యే తీసుకున్న ఈ నిర్ణయంతో ఆ ప్రాంత ప్రజలు చేతులు జోడించి నరేంద్ర వర్మ ఉదారతపై ప్రశంసల వర్షం కురిపించారు. మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణంలోని ఒకటో వార్డు బేతని కాలనీలో పర్యటించిన నరేంద్ర వర్మ ఓ కుటుంబాన్ని పలకరించిన నేపథ్యంలో ఆ చిన్నారి కుటుంబ పరిస్థితి పై స్పందించారు. ఆ చిన్నారికి కొండంత అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చాలాసేపు ఆ పాపతో ముచ్చటించారు. ఐదేళ్ల మేఘశ్రీ తోపాటు మరో ఆరేళ్ల అన్నయ్య నాయనమ్మ సమక్షంలో ఉంటున్నారు. ఈ ఇద్దరు పిల్లల్ని కన్నతల్లి సత్తెనపల్లిలో అమ్మేసింది. విషయం తెలిసిన నాయనమ్మ అక్కడికి వెళ్లి పిల్లల్ని విడిపించుకుంది. ఇది జరిగిన తర్వాత ఆ కన్న తల్లి పిల్లల్ని వదిలించుకొని వెళ్లిపోయింది. తీవ్రమైన ఇబ్బందుల్లో ఆర్థిక పరిస్థితి సతమతమవుతున్న తరుణంలో నరేంద్ర వర్మ తీసుకున్న నిర్ణయంతో ఇప్పుడు ఆ కుటుంబంలో సంతోషం వ్యక్తం అవుతుంది, చిన్నారి మేఘశ్రీ కి ఇప్పుడు కొండంత అండ లభించింది, జీవితానికి భద్రత లభించింది, కుటుంబానికి భరోసా దక్కింది, ఇవేమీ ఆ చిన్నారికి తెలియదు. ఒక చిన్న హృదయానికి ఒక పెద్ద మనస్సు ఆదుకుంది. హృదయానికి హత్తుకుంది. ఇప్పుడు ఆ పెద్ద మనసుకు చేతులు జోడించి ప్రజానీకం నమస్కరిస్తోంది. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ దత్తత పుత్రికగా ఆ చిన్నారి ఇప్పుడు అడుగు ముందుకేసింది.

# సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం కారకులైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: ఎమ్మెల్యే ఏలూరి



రాయల్ జర్నలిజం(పర్చూరు) ఏప్రియల్ 02 : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల సేవలో కార్యక్రమంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ లో భాగంగా చిన్నగంజాం మం డలం పెద్దగంజాం పంచాయతీ పరిధిలోని కొత్త గొల్లపాలెంలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ పేదల సేవలో భాగంగా పెన్షన్ల పంపిణీ,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ చూపి పర్చూరు నియోజకవర్గంపై వరాల జల్లు కురిపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబ పెద్దగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా తొలిసారి పర్చూరు నియోజకవర్గంలో అధినేత చంద్రన్న పర్యటనను క్రమశిక్షణతో విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.అలాగే పి4 కార్యక్రమంలో భాగంగా అధినేత పిలుపుతో కదలి వచ్చిన బంగారు కుటుంబం, మార్గదర్శలకు ,పర్యటనను ఎక్కడా కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేసిన జిల్లా అధికారులు, పోలీస్ శాఖకు ఎమ్మెల్యే ఏలూరి ధన్యవాదాలు తెలిపారు.

# "ప్రజాదర్బార్"కు అనూహ్య స్పందన



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 02 : ప్రజాప్రతినిధిగా ప్రజల్ని కలవడం వారి సమస్యలు వినడం, పరిష్కరించడం ప్రధమ బాధ్యతగా భావిస్తున్నానని నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. స్థానిక పట్టణంలోని శాసనసభ్యులు వారి క్యాంపు కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు బుధవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కృషిచేస్తోంది. గత ఐదేళ్లు ఎలాంటి భరోసా లభించక సామాన్యులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక సతమతమయ్యారు. అలాంటివారు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ రాజు వారి క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలు నేరుగా కలిసి తమ సమస్యలను విన్నవిస్తున్నారు. పెన్షన్ ల కోసం వృద్ధులు, వికలాంగులు, మహిళలు, ఉద్యోగాల కోసం యువత, విద్య, వైద్య సాయం కోసం సామాన్యులు, తాము ఎదుర్కొంటున్న కష్టాల నుంచి గట్టెక్కేందుకు బాధితులు పెద్దఎత్తున తరలివస్తున్నారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి విజ్ఞప్తి స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి ఆయా విభాగాలతో సమన్వయం చేసుకుని వీలైనంత తొందరగా అందరి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజల అర్జీలు ఎంతమేరకు పరిష్కారం అయ్యాయి, వాటి స్టేటస్ ను ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

# అవాంటెల్ కంపెనీతో జేఎన్టీయూకే అవగాహనా ఒప్పందం



కాకినాడ ఏప్రియల్, 2 : జెఎన్టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) లోని ఈసిఈ విభాగం ఎంటెక్ సిగ్నల్ ప్రాసెసింగ్ %ౘ% కమ్యూనికేషన్లో కొలాబొరేటివ్ ప్రోగ్రామ్ నిర్వహించేందుకు అవాంటెల్ లిమిటెడ్ కంపెనీతో బుధవారం ఉదయం విసి కాన్ఫరెన్స్ హాలు నందు ఎంఓయు కుదుర్చుకుంది. జెఎన్టియుకె నుండి ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్, ప్రసాద్, రెక్టార్ ప్రొ.కెవి. రమణ, ఓఎస్డి ప్రొ.డి. కోటేశ్వరరావు, యుసిఐకె ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్.మోహన్రావులు విచ్చేయగా అవాంటెల్ లిమిటెడ్ కంపెనీ నుండి చైర్మన్ %ౘ% ఎండి మరియు జెఎన్టియుకె పూర్వ విద్యార్థి డా.ఏ. విద్యా సాగర్, వైస్ ప్రెసిడెంట్ (టెక్నికల్) ఎన్.శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) మరియు పూర్వ విద్యార్థి పి.శ్రీనివాస్, ఇన్ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్.ప్రసాద్, అవాంటెల్ లిమిటెడ్ కంపెనీ చైర్మన్ %ౘ% ఎండి డా.ఏ. విద్యా సాగర్ మాట్లాడుతూ అవాంటెల్ లిమిటెడ్ కంపెనీ విశాఖపట్నం, హైదరాబాద్లలో మూడు దశాబ్దాల పాటు భారత రక్షణ సేవలు, అనుబంధ సంస్థలకు అనేక ప్రత్యేకమైన ఉత్పత్తులు అందించడంతో పాటు డిఫెన్స్ ప్లాట్ఫారమ్ల కోసం సైనిక ప్రమాణాలతో కూడిన పరికరాల రూపకల్పనలో నిమగ్నమై ఉందన్నారు. అవాంటెల్ లిమిటెడ్ మరియు జెఎన్టియుకెలు స్నిగల్ ప్రాసెసింగ్ %ౘ% కమ్యూనికేషన్స్ విభాగంలో పరస్పర అభివృద్ధి కోసం నాణ్యమైన ప్రచురణలు మరియు పేటెంట్లతో క్రియాశీల పరిశోధనలో పాల్గొనడానికి మరియు కొలాబొరేటివ్ ఎంటెక్ ప్రోగ్రామ్స్ అందించేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. అవాంటెల్ లిమిటెడ్ అధునాతన డిజిటల్ కమ్యూనికేషన్ లేబొరేటరీ, ఎంటెర్డెడ్ సిస్టమ్స్ డిజైన్ లేబొరేటరీ, రియల్ టైమ్ ఆపరేటింగ్ సిస్టమ్ లతో సిస్టమ్ డిజైన్ మరియు ఎంబెడెడ్ లినక్స్ లేబొరేటరీ, వైర్లెస్ కమ్యూనికేషన్ లేబొరేటరీ అత్యాధునిక సాంకేతికతలతో కూడిన ప్రయోగశాలలతో ఇక్కడ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ (సిఓఈ)ను ఏర్పాటుచేయనుందన్నారు. దీనికి అదనంగా సిగ్నల్ ప్రాసెసింగ్ %ౘ% కమ్యూనికేషన్స్ ఎంటెక్ ప్రోగ్రామ్ కోసం ఉపయోగించబడే ప్రయోగశాలలను నిర్వహించడానికి అవాంటెల్ లిమిటెడ్ నుండి చైర్ ప్రొఫెసర్ మరియు ఇద్దరు అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులను స్పాన్సర్ చేయనుందన్నారు. ఈ ప్రోగ్రామ్లో చేరిన విద్యార్థులు జెఎన్టియుకెలో మొదటి సంవత్సరం పూర్తి చేసిన తర్వాత ఇంటర్న్షిప్స్, పీజీ థీసిస్, ప్రాజెక్టు అవాంటెల్ కంపెనీలో చేయవలసి ఉంటుందన్నారు. దీనికి గాను అవాంటెల్ లిమిటెడ్ రూ.25వేలు స్టైఫండ్ చెల్లించడంతో పాటు కోర్సు విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులకు రూ.9లక్షల ప్యాకేజీతో ప్లేస్మెంట్ కల్పిస్తోందన్నారు. అనంతరం జెఎన్ టియుకె నుండి రిజిస్ట్రార్ ప్రొ. వి. రవీంద్రనాధ్, ఐఐఐపి%ౘ%టి డైరెక్టర్ ప్రొ.బి.టి. కృష్ణ, అవాంటెల్ లిమిటెడ్ నుండి ఎండి డా.ఏ. విద్యా సాగర్, వైస్ ప్రెసిడెంట్ (టెక్నికల్) ఎన్.శ్రీనివాస రావులు ఎంఓయుపై సంతకాలు చేయగా ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్ఎకె.ప్రసాద్, అవాంటెల్ లిమిటెడ్ కంపెనీ ఛైర్మన్ %ౘ% ఎండ్ డా.ఏ, విద్యా సాగర్లు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. అవాంటెల్ లిమిటెడ్ కంపెనీతో ఎంఓయు కొరకు ఏపిపిఎస్సీ మాజీ చైర్మన్ ప్రొ.పి.ఉదయభాస్కర్, మాజీ ఉపకులపతులు ప్రొ.ఎస్. శ్రీనివాసకుమార్, ప్రొ. జివిఆర్. ప్రసాదరాజు, ప్రొ.కె. పద్మరాజులు కృషితో ఈ ఎంఓయు జరిగిందన్నారు. ఈ కోర్సులో ప్రతీ ఏటా గరిష్టంగా 25 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఎంఓయు జెఎన్టియుకె యూనివర్శిటీలో మొదటిసారిగా ఒక ప్రముఖ పరిశ్రమతో కలిసి సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ (సిఓఈ)ను ఏర్పాటుచేస్తున్న ప్రత్యేక ఒప్పందంగా గుర్తించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, యుసింఇ ప్రిన్సిపాల్, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్, ఈసిఈ విభాగాధిపతి, మాజీ ఉపకులపతులు, సీనియర్ ప్రొఫెసర్లు, ఈసీఈ విభాగం అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# తొలిసారి జిల్లాకు విచ్చేసిన ప్రత్యేక అధికారి కె. ఆమ్రపాలి కి కలెక్టర్ వెట్రిసెల్వి సాదర స్వాగతం



ఏలూరు రాయల్ జర్నలిజం. ఏలూరు జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై పర్యవేక్షణకు రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడిన అనంతరం తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన ప్రత్యేక అధికారి కె. ఆమ్రపాలి కి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి బుధవారం పూలమొక్కను అందించి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు జరుగుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గురించి కలెక్టర్ కె. వెట్రిసెల్వి ని ప్రత్యేక అధికారి ఆమ్రపాలి అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయపరంగానే కాక పారిశ్రామికంగా రాష్ట్రస్థాయిలో అభివృద్ధిపథంలో నిలిపేందుకు తీసుకోవలసిన చర్యలపై జిల్లా అధికారి మరియు ప్రత్యేక అధికారి కలిసి చర్చించారు. జిల్లాలో పర్యాటకాభివృద్ధికి అనువైన అంశాలు, కొల్లేరు, పాపికొండలు, పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతాలలో పర్యాటకంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్ వెట్రిసెల్వి తో ఆమ్రపాలి చర్చించారు.

# రబీ సీజన్ ధాన్యం కొనుగోలులో ఏ విధమైన ఇబ్బందులు లేకుండా వ్యవహరించాలి



పాలకోడేరు: (రాయల్ జర్నలిజం)ఏప్రిల్ 2 రబీ సీజన్ ధాన్యం కొనుగోలులో ఏ విధమైన ఇబ్బందులు లేకుండా వ్యవహరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సిబ్బందిని ఆదేశించారు బుధవారం రబీ సీజన్ కు సంబంధించి పాలకోడేరు మండలం వ్యవసాయ శాఖ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు నిమిత్తం అన్ని ఏర్పాట్లుతో సంసిద్ధంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలులో రెండు విషయాలు పై సిబ్బందికి దిశ నిర్దేశాలను చేసి పలు సూచనలను జారీ చేశారు. మండలంలోని వ్యవసాయ సహాయకులు, ధాన్యం కొనుగోలు సిబ్బందితో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని ధాన్యం కొనుగోలు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. రైస్ మిల్లర్ నుండి సరఫరా చేయబడుచున్న గోనె సంచులను ముందుగా పరిశీలించాలన్నారు. డ్యామేజ్ ఉన్న సంచులను గుర్తించి ఆలస్యం చేయకుండా ఆమిల్లులకు తిరిగి జమ చేయాలని అన్నారు. ఈ విషయంలో పి ఏ సి ఎస్ లు మరియు సీఈఓ లు రైస్ మిల్లర్ల తో మాట్లాడి సమన్వయం చేసుకోవాలన్నారు. పాలకోడేరు మండలానికి కేటాయించిన మూడు లక్షల గోనె సంచులను సంబంధిత రైతు సేవా కేంద్రాలకు తరలించుటకు అన్ని చర్యలను తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తహసిల్దార్లు, మండల లెవెల్ ఆఫీసర్లను ఆదేశించారు.ఈ సమావేశంలో తహసీల్దార్ ఎన్.బి విజయలక్ష్మి, ఎంఏఓ వి.రమణరావు, మండల లెవెల్ ఆఫీసర్ పణికుమార్, సెక్రటరీలు, సహకార సంఘాలు, రెవిన్యూ మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ బుక్ లోకి ఎక్కిస్తా: మంత్రి లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)

చేసే సీబీజీ ప్లాంట్లన్నీ పూర్తిస్థాయిలో పనిచేస్తే ఏటా 110 లక్షల మెట్రిక్ టన్నుల ఆర్గానిక్ ఎరువు కూడా తయారు అవుతుంది. ఈ ప్లాంట్ల ద్వారా గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు రాబోతున్నాయి. నేను ప్రకాశం జిల్లా వచ్చిన ప్రతీ సారి మీరు చూపించే ప్రేమ, ఆప్యాయత నేను మర్చిపోలేను. ప్రకాశం జిల్లాలో పేదరికం లేకుండా చెయ్యడమే మా లక్ష్యం. రానున్న అయిదేళ్లలో ఆ లక్ష్యాన్ని సాధించి తీరుతాం.

**సీబీజీ హబ్ గా మారనున్న కనిగిరి**

ఏపీలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్స్ పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. ఈ రంగంలో 65 వేల కోట్ల పెట్టుబడి పెట్టబోతోంది. దీని ద్వారా 500 ప్లాంట్లు పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. తద్వారా 2.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి. ప్రకాశం, అనంతపురం, చిత్తూరు, కడపలో 5 లక్షల ఎకరాల బీడు భూమిని వినియోగంలోకి తీసుకురాబోతున్నాం. నేను యువగళం ప్రకాశం జిల్లాకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాను. రిలయన్స్ మొదటి సీబీజీ ప్లాంట్ ను కనిగిరిలో ప్రారంభించాను. ప్రకాశం జిల్లాలో ఐదు వేల ఎకరాలు బీడు భూములు ఇచ్చాం. కనిగిరిలో 497 ఎకరాలు కేటాయించాం. కనిగిరి ప్లాంట్ రిలయన్స్ సీబీజీ ప్లాంట్ హబ్ గా మారబోతుంది. ఇక్కడే ఐదు ప్లాంట్స్ రాబోతున్నాయి.

**ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది**

ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటే నాకు మొదట గుర్తొచ్చేది పౌరుషం, ప్రేమ. ఇక్కడి ప్రజలకు పౌరుషం ఎక్కువే, ప్రేమ ఎక్కువే. ప్రకాశం జిల్లా ప్రజలకు టీడీపీ అన్నా, చంద్రబాబు అన్నా ఎనలేని ప్రేమ. 2019లో ఎదురుగాలి ఉన్నా టీడీపీని నాలుగు సీట్లలో గెలిపించారు. 2024 లో 10 సీట్లలో టీడీపీ అభ్యర్థులకు ఘన విజయాన్ని చేకూర్చారు. యువగళం పాదయాత్ర చేసినప్పుడు ఇక్కడ ప్రజల కష్టాలు చూశాను. ప్రకాశం జిల్లాలో యువగళం ఒక ప్రభంజనంగా మారింది. నేను ఆ రోజే చెప్పా, మీరు చూపించిన ప్రేమకు రెండింతలు తిరిగి ఇస్తానని. ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది అని. 2014లో రాష్ట్ర విభజన జరిగింది. కట్టు బట్టలతో మనం ప్రయాణం ప్రారంభించాం. అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ప్రకటించాం. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాగా పనిచేశాం. అనంతపురంను ఆటోమొబైల్ హబ్ చేశాం. చిత్తూరు, కడపలో ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీలు తీసుకొచ్చాం. కర్నూలుకు రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీలు తీసుకొచ్చాం. ప్రకాశం జిల్లాకు అతిపెద్ద పేపర్ మిల్ తీసుకొస్తే ఆ కంపెనీని గత ప్రభుత్వం రానివ్వలేదు. ఉభయగోదావరి జిల్లాలను ఆక్వా రంగంలో నంబర్-1గా నిలబెట్టాం. ఉత్తరాంధ్రను ఐటీ, ఫార్మా హబ్ గా తయారు చేశాం.

**గత అయిదేళ్ల పాలనంతా విధ్వంసమే!**

2019 నుంచి 2024 వరకూ ఎం జరిగిందో మీరంతా చూశారు. రాష్ట్రంలో విధ్వంస పాలన నడిచింది. కొత్త కంపెనీలు తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను తరిమేశారు. లులూ, అమర్ రాజా, హెచ్ఎస్బీసీ, జాకీ లాంటి అనేక కంపెనీలను బెదిరించి బయటకు పంపేశారు. నేను ఆ రోజే ఛాలెంజ్ చేశా... మీరు తెచ్చిన ఒక్క కంపెనీ పేరు చెప్పండి అని. ఇప్పటి వరకూ ఆ సైడ్ నుంచి సౌండ్ లేదు. దేశంలో ఏ పార్టీ చేయని సాహసం మేం చేశాం. ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని చెప్పిన దమ్మున్న పార్టీ టీడీపీ. ఆ హామీ ఇచ్చే నేను అనేక మందితో మాట్లాడాను. అందరూ నీ ధైర్యం ఏంటి అని అడిగారు. నా ధైర్యం ఒక్కటే... నా బ్రాండ్ ఒక్కటే దటీజ్ సీబీఎన్ అని చెప్పా. 2024లో సైకో పాలనకు బైబై చెప్పి రాష్ట్ర ప్రజలు ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గెలిచిన మొదటి రోజు నుంచే ఉద్యోగాల వేట మొదలుపెట్టాం. యువగళం పాదయాత్ర నాలో మార్పు తెచ్చింది. జీడీ నెల్లూరు నియోజకవర్గంలో పాదయాత్ర సమయంలో ఒక కుగ్రామంలో ఒక తల్లి రోడ్డుపై బోండాలు వేస్తోంది. ఆకలివేస్తోంది, బోండాలు పెట్టమని అడిగా. ఆమెను ఏం కావాలని అడిగాను. మద్యానికి బానిసై నా భర్త చనిపోయాడు, 30ఏళ్లుగా టిఫిన్ కొట్టుపెట్టుకుని జీవనం సాగిస్తున్నా. ఇద్దరు బిడ్డలను చదివిస్తున్నా, వారికి ఉద్యోగాలు కావాలని కోరింది. మరుసటిరోజే సీఎం చంద్రబాబుకు ఫోన్ చేసి మ్యానిఫెస్టోలో మొదటిహామీగా 20 లక్షల ఉద్యోగాలు పెట్టాలని కోరాను.

**సీబీఎన్ బ్రాండే మా ధైర్యం!**

మొన్నే ఢిల్లీలో ఒక ఇంటర్వ్యూ కి వెళ్లా. అక్కడ యాంకర్ ఒక ప్రశ్న అడిగారు. తెలంగాణకు హైదరాబాద్ ఉంది, తమిళనాడుకి చెన్నై ఉంది, కర్ణాటక కు బెంగుళూరు ఉంది. ఆంధ్రప్రదేశ్ కు ఏమి ఉంది అని అడిగారు. నేను ఆయనకు ఆంధ్రప్రదేశ్ కు చంద్రబాబు ఉన్నారని చెప్పా. ఇప్పటికే 8 లక్షల కోట్ల పెట్టుబడులు, వాటి ద్వారా 5 లక్షల ఉద్యోగాలు కల్పించడానికి ఒప్పందాలు చేసుకున్నాం. రిలయన్స్, ఎన్టీపీసీ, ఆర్సెలార్ మిట్టల్, బీపీసీఎల్, టాటా పవర్, టీసీఎస్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్. ఇలా అనేక కంపెనీలు రాష్ట్రానికి క్యూకట్టాయి. నా లక్ష్యం ఒక్కటే కుటుంబంలో ఒక్క ఉద్యోగం వస్తే ఆ కుటుంబం పరిస్థితులు మారిపోతాయి. పేదరికం లేకుండా చేయ్యాలి అంటే ఉద్యోగాలు కల్పించాలి. 5 ఏళ్లలో రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే నా సింగిల్ టార్గెట్.

**రిలయన్స్ తో బాబుకు ప్రత్యేకమైన అనుబంధం**

రిలయన్స్ ఫౌండర్ ఛైర్మన్ ధీరూభాయ్ అంబానీతో చంద్రబాబుకు మంచి అనుబంధం ఉంది. జామ్‌నగర్‌లో ఉన్న రిలయన్స్ రిఫైనరీ చూడటానికి వెళ్లినప్పుడు చంద్రబాబు టెలికాం రంగంలో విప్లవం రాబోతుంది అని ధీరూభాయ్ అంబానీతో చెప్పారు. చంద్రబాబుపై నమ్మకంతో ఆ రోజుల్లోనే ధీరూభాయ్ అంబానీ టెలికాం రంగంలో పెట్టుబడులు పెట్టారు. ఆ తరువాత ఆ అనుబంధం రిలయన్స్ ఛైర్మన్ ముకేశ్ అంబానీతో కూడా కొనసాగుతుంది. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత నేను ముకేశ్ అంబానీని, అనంత్ అంబానీని, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ ని కలిసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించాను. ఏపీ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు... స్పీడ్ ఆఫ్ డూయింగ్ లో ముందుందని చెప్పాను. 21 రోజుల్లో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ (ఐస్ ) తీసుకొస్తానని హామీ ఇచ్చాను. కానీ 30 రోజులు పట్టింది. అడిగిన వెంటనే ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి అంగీకరించిన ముకేశ్ అంబానీ, అనంత్ అంబానీ, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ కు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

**కనిగిరి ట్రిపుల్ ఐటీకి త్వరలోనే శంకుస్థాపన**

ప్రకాశం జిల్లాలో ఎప్పుడు వచ్చినా నా పాదయాత్ర గుర్తొస్తుంది. నాపై చూపిన ప్రేమ, అభిమానం ఎప్పుడూ మర్చిపోను. కనిగిరిలో ట్రిపుల్ ఐటీకి త్వరలోనే శంకుస్థాపన చేస్తా. కనిగిరి రైల్వే ప్రాజెక్టుకు ఏప్రిల్ లో అవసరమైన నిధులిస్తాం. ఆగస్టులో సీఎంను రప్పించి రైల్వేప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం. మిగిలిపోయిన వెలుగొండ పనులు పూర్తిచేసి చివరి ఎకరాకు సైతం సాగునీరు అందిస్తాం. తాగునీటి శాఖ మంత్రి, నా సోదరుడు పవనన్న కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి ఆగిపోయిన జల్ జీవన్ మిషన్ పనులను ప్రారంభించారు. రాబోయే రోజుల్లో ప్రతిగడపకు తాగునీరు అందిస్తాం. వైసీపీ నాయకుల దుష్ప్రచారం చూస్తుంటే జాలివేస్తోంది. వారు చేయరు, చేసేవాళ్లను చేయనీయరు. బయోగ్యాస్ ప్లాంటుపై అపోహలు సృష్టిస్తున్నారు. అనవసరంగా అడ్డుపడితే ఎర్రబుక్ లోకి ఎక్కుతారు. నేను మంచి పనిచేయడానికి వచ్చా. అధికారంలోకి వచ్చిన 10నెలల్లోనే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుతో ప్రకాశం జిల్లాకు వచ్చా. తప్పుడు ప్రచారం చేస్తే ఎవరినీ వదిలిపెట్టను. ఆనాడు బీసీ గర్జన పేరుతో మేం ప్రకాశం జిల్లాలో కార్యక్రమం పెడితే ఉదయభాను యాంకర్ గా వచ్చారు. ఆనాడు బీసీ సోదరులపై దాడులను నిలదీశాం. ఉదయభానును ట్రోల్ చేశారు. బీసీ నేతలపై దొంగ కేసులు పెట్టారు. నాపై కూడా 23 కేసులు పెట్టారు. తగ్గేదే లేదని చెప్పాను. 94 శాతం సీట్లతో మీరు మమ్మల్ని గెలిపించారు. మీకు అండగా నిలుస్తాం.

**కనిగిరి నియోజకవర్గంలోనే 50 ప్లాంట్లు**

పాదయాత్ర సమయంలో సాయంత్రం సరదాగా కూర్చుని మాట్లాడుకునేవాళ్లం. మన ప్రాంతంలో ఏం మార్పుతేవాలనే విషయమై చర్చించేవాళ్లం. మా ప్రాంతంలో వలసలకు చెక్ పెట్టాలని ఉగ్ర నరసింహారెడ్డి చెప్పారు. అది గుర్తుపెట్టుకొని నేను, గొట్టిపాటి మొదటి సీబీజీ ప్లాంట్ కనిగిరిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. రిలయన్స్ ఆధ్వర్యాన మొదటి వంద సీబీజీ ప్లాంట్లు ప్రకాశం జిల్లాకు తేవాలని నిర్ణయించాం. ఈ ప్రాంత రైతులు 50 వేల ఎకరాలు కౌలుకు ఇస్తారని ఉగ్ర చెప్పారు. చెప్పిన ప్రకారం భూములిస్తే ఇక్కడే 50 ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం. గత పదిరోజులుగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అవిశ్రాంతంగా పని చేశారు. కనిగిరి ప్రజల కోసం ఆయన కష్టపడ్డారు. ఇక్కడ ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగాలు కల్పించాలని ఆయన కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఆనం రాంనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, చీఫ్ సెక్రటరీ విజయానంద్, ప్రకాశంజిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, ట్రాన్స్ కో ఎండి కీర్తి చేకూరి, ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, కందుల నారాయణరెడ్డి, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎం కొండయ్య, ఏలూరి సాంబశివరావు, కాకర్ల సురేశ్, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, 20 సూత్రాల కార్యక్రమం అమలు ఛైర్మన్ లంకా దినకర్, అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, యర్రగొండపాలెం ఇన్ ఛార్జి ఎరిక్షన్ బాబు, దర్శి ఇన్ ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరక్టర్ పీఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ మెంటర్ పీవీఎల్ మాధవరావు, రిలయన్స్ బయో ఎనర్జీ సీఈఓ హరీంద్ర కే త్రిపాఠి, నెడ్ క్యాప్ వీసీ అండ్ ఎండీ కమలాకర్ బాబు, సర్పంచ్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు

## మూడు గ్రామాల్లో రూ కోటి 90 లక్షలతో 12 సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు, మాజీ ఎంపీ సీతారామలక్ష్మి



భీమవరం (రాయల్ జర్నలిజం)ఏప్రిల్ 2 :పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, ఇదే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలంలోని మూడు గ్రామాల్లో సుమారు రూ కోటి 90 లక్షలతో 12 సీసీ రోడ్లను బుధవారం ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ప్రారంభించారు. కొమరాడ గ్రామంలో రూ 91 లక్షల నిధులతో 5 సీసీ రోడ్లు, అనాకోడేరు గ్రామంలో రూ 39 లక్షలతో 5 సీసీ రోడ్లు, గొల్లవానితిప్ప గ్రామంలో రూ 60 లక్షలతో 2 సీసీ రోడ్లను మొత్తం రూ ఒక కోటి 90 లక్షల నిధులతో 12 సీసీ రోడ్లను ప్రారంభించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పనులు, సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టమని, గ్రామాల అభివృద్ధితో అసలైన పండుగ వాతావరణం తీసుకొచ్చమని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కీలక అడుగు వేసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రహదారులపై గుప్పెడు మట్టెయినా వేయలేదని, ఎక్కడ చూసినా రహదారులు గోతులమయంతో దర్శనమిచ్చేవని, కూటమి ప్రభుత్వం 9 నెలల్లోనే అన్ని రోడ్ల పనులను పూర్తి చేసి ప్రారంభించుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# లోక్‌సభలో వక్ఫ్ బిల్లుపై వాడీవేడిగా చర్చ...

(మొదటి పేజీ తరువాయి)

కమిటీ తన అభిప్రాయాలను తెలియజేసిందని, వాటిని క్యాబినెట్ సమీక్షించి ఆమోదించిందని చెప్పారు.ప్రతిపక్షాల అభ్యర్థన మేరకు ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీకి అభిప్రాయాలు చెప్పే అధికారం లేకపోతే దాని ఉనికి అర్థరహితం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా కమిటీలు రబ్బర్ స్టాంపులు కాదని, మార్పులను అంగీకరించకపోతే కమిటీకి అర్థం లేదని షా వ్యాఖ్యానించారు.అనంతరం స్పీకర్ ఓం బిర్లా వక్ఫ్ సవరణ బిల్లు 2025పై మాట్లాడుతూ... ఎం.ఎన్. కౌల్ మరియు ఎస్.ఎల్. షక్దర్ రచించిన 'పార్లమెంటు యొక్క ఆచరణ మరియు విధానం' అనే ప్రామాణిక గ్రంథాన్ని ఉటంకించారు. కమిటీకి విస్తృత అధికారాలు ఉంటాయని, అది బిల్లును సవరించడమే కాకుండా పునర్నిర్మించగలదని స్పష్టం చేశారు. కమిటీ బిల్లు యొక్క సారాంశం మారకుండా దాని శీర్షికను మార్చవచ్చు లేదా సంక్షిప్త పేరును కూడా ఇవ్వవచ్చు అని స్పీకర్ తెలిపారు. గతంలో ఇతర కమిటీలు కూడా ఇలాంటి సవరణలు చేశాయని ఆయన గుర్తు చేశారు.గత సంవత్సరం పార్లమెంటులో ప్రతిపక్షాల ఆందోళనల మధ్య ప్రవేశపెట్టిన ఈ బిల్లును పరిశీలన కోసం బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపారు. ఫిబ్రవరి 13న కమిటీ తన నివేదికను సమర్పించగా, ఫిబ్రవరి 19న క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, తమ ప్రతిపాదిత సవరణలను తిరస్కరించారని, తమ అసమ్మతి గళాలను నివేదిక నుండి తొలగించారని ప్రతిపక్ష ఎంపీలు ఆరోపించారు.నివేదికల ప్రకారం, కమిటీ ఎన్డీఏ ఎంపీలు ప్రతిపాదించిన 14 మార్పులను అంగీకరించింది, అయితే ప్రతిపక్ష సభ్యులు సూచించిన 44 సవరణలను తిరస్కరించింది. చట్టానికి పేరు మార్చడం, ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డుకు ముఖ్య కార్యనిర్వహణాధికారిగా నియమించడానికి అనుమతించడం, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం ఇద్దరు ముస్లిమేతర సభ్యులను రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు నియమించే నిబంధన చేయడం, వివాదాస్పద ఆస్తి వక్ఫ్‌కు చెందినదా... లేదా ప్రభుత్వానికి చెందినదా అని నిర్ణయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు ఇవ్వడం, "వక్ఫ్ బై యూజర్" అనే భావనను తొలగించడం, చట్టం ప్రారంభమైన ఆరు నెలల్లోపు ప్రతి వక్ఫ్ ఆస్తిని కేంద్ర డేటాబేస్‌లో నమోదు చేయడం, ట్రిబ్యునల్ నిర్ణయం అంతిమం అనే నిబంధనను తొలగించడం వంటి ముఖ్యమైన మార్పులు ఇందులో ఉన్నాయి.వక్ఫ్ నిర్వచనానికి నవీకరణలు చేయడం, నమోదు ప్రక్రియను క్రమబద్ధీకరించడం, వక్ఫ్ రికార్డుల నిర్వహణను మెరుగుపరచడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వంటివి కూడా సవరణ బిల్లులో ఉన్నాయి. వక్ఫ్ చట్టం-1995, నిర్వహణ లోపాలు, అవినీతి మరియు వక్ఫ్ ఆస్తుల ఆక్రమణ వంటి సమస్యలపై విమర్శలు ఎదుర్కొంటోంది. వక్ఫ్ అంటే 'దాతృత్వం' అని అర్థం. ఇది ముస్లింలు మతపరమైన, ధార్మిక లేదా ప్రైవేట్ ప్రయోజనాల కోసం విరాళంగా ఇచ్చిన వ్యక్తిగత ఆస్తి. ఒకసారి వక్ఫ్‌గా ప్రకటించిన తర్వాత, ఆస్తి యొక్క యాజమాన్యం దేవునికి చెందినదిగా పరిగణించబడుతుంది మరియు దాని స్వభావాన్ని మార్చలేము.భారతదేశంలో వక్ఫ్ ఆస్తుల పాలన వివిధ చట్టపరమైన పాలనల ద్వారా అభివృద్ధి చెందింది. ఇది 1995 నాటి వక్ఫ్ చట్టంతో ముగిసింది. ప్రస్తుతం వక్ఫ్ బోర్డులు 9.4 లక్షల ఎకరాల్లో విస్తరించి ఉన్న 8.7 లక్షల ఆస్తులను నియంత్రిస్తున్నాయి. వీటి విలువ సుమారు రూ. 1.2 లక్షల కోట్లు ఉంటుందని అంచనా. ప్రపంచంలోనే భారతదేశంలోనే అతిపెద్ద వక్ఫ్ హోల్డింగ్ ఉంది. సాయుధ దళాలు మరియు భారతీయ రైల్వేల తర్వాత ఈ వక్ఫ్ బోర్డులే దేశంలోనే అతిపెద్ద భూ యజమానులుగా ఉన్నాయి.

# ముగ్గురు పిల్లల మృతి కేసులో వీడిన మిస్టరీ..



హైదరాబాద్: అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును పోలీసులు చేధించారు. ముగ్గురు పిల్లల మృతి కేసులో తల్లే విలన్ అని గుర్తించారు. విషం పెట్టి కడుపున పుట్టిన ముగ్గురు పిల్లలను తల్లే పాశవికంగా అంతమొందించినట్లు తేల్చారు. వివాహేతర సంబంధం మోజులో ముగ్గురు పిల్లలను హత్య చేసిందని నిర్ధారించారు. గత నెల 27న పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టిందని.. తాను కూడా భోజనం చేసి అస్వస్థతకు గురైనట్టు నాటకం ఆడిందని పోలీసులు తేల్చారు. విచారణలో నిజం బయటపడటంతో తల్లి రజితను అరెస్ట్ చేశారు. భర్తను కూడా చంపాలని ఆమె డిసైడయ్యింది. అయితే అతను పెరుగన్నం తినకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.హైదరాబాద్ శివారు అమీన్‌పూర్‌లో జరిగిన ఈ ఘటన చాలా సంచలనం సృష్టించింది. ముందుగా భర్తను అనుమానించారు పోలీసులు. లోతైన దర్యాప్తు తర్వాత భార్య రజిత బాగోతం బయటపడింది. కొన్నాళ్ల క్రితం రజిత టెన్త్ క్లాస్‌మేట్స్ గెట్ టుగెదర్‌కు వెళ్లింది. అక్కడ ఓ స్నేహితుడితో పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ సంబంధానికి పిల్లలు అడ్డొస్తున్నారనే కారణంతో వాళ్లను చంపాలని ప్లాన్ చేసింది. ఫిబ్రవరి 27 శుక్రవారం రాత్రి పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టి తినిపించింది. భర్త చెన్నయ్య ఆరోజు పెరుగు తినకుండా భోజనం ముగించాడు. తర్వాత వాటర్ ట్యాంకర్ డ్రైవింగ్ పనిపై బయటకు వెళ్లిపోయాడు. తిరిగొచ్చాక చూస్తే పిల్లలు విగతజీవులుగా పడి ఉన్నారు. ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. 12 ఏళ్ల సాయికృష్ణ, 10 ఏళ్ల మధు ప్రియ, 8 ఏళ్ల గౌతమ్ మృతితో తీవ్ర విషాదం నెలకొంది.ఎందుకిలా జరిగిందో తనకు తెలియదని, తాను కూడా తీవ్ర అస్వస్థతకు గురయ్యానని రజిత చెప్పడంతో ఆమెను ఆస్పత్రిలో చేర్పించాడు భర్త. చివరికి విచారణలో ప్రియుడితో కలిసి రజిత చేసిన ఘోరం బయటపడింది. రజితతోపాటు ఆమె ప్రియుడూ ఇప్పుడు పోలీసుల అదుపులో ఉన్నారు. వివాహేతర సంబంధం మోజులో పడి కడుపున పుట్టిన బిడ్డలను చంపుకోవటంపై స్థానికులు మండిపడుతున్నారు. ఆమెకు కఠిన శిక్ష వేయాలని కోరుతున్నారు.

# అప్పులకెళ్లిన ఏపీ ప్రభుత్వం- ఈ సారి?

అమరావతి :ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో ఏపీలో అధికారంలో ఉన్న తెలుగుదేశం-జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఆదాయ వనరుల సమీకరణపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా రుణాలపై ఎక్కువగా ఆధారపడింది.అధికారంలోకి రావడానికి ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన సూపర్ 6 హామీలను అమలు చేయడానికి అవసరమైన నిధులను కూడగట్టుకునే ప్రయత్నాల్లో పడింది. ఇందులో భాగంగా- ప్రభుత్వానికి చెందిన సెక్యూరిటీ బాండ్లు/స్టాక్స్‌ను వేలానికి పెట్టే సంప్రదాయాన్ని అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ కొనసాగిస్తోంది.ఇప్పటికే దశలవారీగా వేల కోట్ల రూపాయల విలువ చేసే సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరోసారి అప్పులకు వెళ్లింది చంద్రబాబు- పవన్ కల్యాణ్ సర్కార్. తాజాగా 5,750 కోట్ల రూపాయలను సమీకరించుకోనుంది. దీనికి అవసరమైన అయిదు స్టాక్స్‌ను రిజర్వ్ బ్యాంక్ వద్ద వేలానికి పెట్టింది.ఇందులో ఒక స్టాక్ విలువ 1,400 కోట్ల రూపాయలు. మరొకటి 1,350 కోట్ల రూపాయల విలువ చేసేది. మిగిలిన మూడు స్టాక్స్ విలువ ఒక్కొక్కటి 1,000 కోట్ల రూపాయలు. ఈ నెల 3వ తేదీన అంటే గురువారం నాడు ఈ స్టాక్స్ వేలానికి రానున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (ఇ-కుబేర్) ద్వారా వేలం పాట సాగుతుంది.కాంపిటీటివ్, నాన్ కాంపిటీటివ్ బిడ్స్ రూపంలో వాటిని విక్రయిస్తుంది. ఈ స్టాక్స్ కాల వ్యవధి ఒకటి- 16, మరొకటి- 15, మిగిలిన మూడింటివి- 8, 9, 12 సంవత్సరాలు. వ్యక్తులు లేదా సంస్థలు వీటిని కొనుగోలు చేయవచ్చు.కాంపిటీటివ్ విధానంలో ఈ అయిదు స్టాక్స్‌ను కొనదలిచిన వారు గురువారం ఉదయం 10:30 నుంచి 11:30 గంటలు, నాన్ కాంపిటీటివ్ విధానంలో వాటిని కొనదలిచిన వారు అదే తేదీన ఉదయం 10: 30 నుంచి 11 గంటల మధ్య తమ బిడ్స్‌ను దాఖలు చేయాల్సి ఉంటుందని ఆర్బీఐ తెలిపింది.ఏపీతో పాటు మరి కొన్ని రాష్ట్రాలు తమ స్టాక్స్‌ను రిజర్వ్ బ్యాంక్ వద్ద వేలానికి పెట్టాయి. హిమాచల్ ప్రదేశ్- రూ. 900 కోట్లు, జమ్మూ కాశ్మీర్- రూ. 500 కోట్లు, మేఘాలయా- రూ. 350 కోట్లు, పంజాబ్- రూ. 3,300 కోట్లు, రాజస్థాన్- రూ. 1,000 కోట్ల రూపాయల మేర స్టాక్స్‌ను వేలానికి పెట్టాయి.

# మద్యం అమ్మకాల పై అనూహ్య నిర్ణయం - ఇక కొత్తగా...!

అమరావతి : మద్యం అమ్మకాలు.. ఆదాయం పెంచుకునేందుకు ఎక్సైజ్ అధికారులు వరుస నిర్ణయాలు తీసు కొంటున్నారు. ఇప్పటికే ఏపీలో కొత్త మద్యం పాలసీ అమలు చేస్తున్నారు. తెలంగాణలో మద్యం ధరల పెంపు పైన ప్రభుత్వం నుంచి నిర్ణయం వెలువడ లేదు. ఇదే సమయంలో బార్ల విషయం లో రెండు రాష్ట్రాల ఎక్సైజ్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. బడ్జెట్ ప్రతిపాదనలకు అనుగుణంగా ఆదాయం సమకూర్చుకునేందుకు ఆ శాఖ కసరత్తు మొదలు పెట్టింది.

తాజా నిర్ణయంతో : ఏపీలో ఎక్సైజ్ శాఖ తాజాగా రాష్ట్రంలో 44 బార్లకు ఈ-వేలం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రంలో లైసెన్సు ఫీజు, నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బిడ్ అమౌంట్ చెల్లిం చని బార్లను ఈ-వేలం ద్వారా ఔత్సాహికులకు కేటాయించేందుకు మద్యనిషేధ, అబ్కారీ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 44 బార్లను ఈ-వేలం, ఆన్ లైన్ లాటరీ పద్ధ తిలో కేటాయిస్తారు. బార్ల లైసెన్సులు తీసుకునేందుకు ఆసక్తి గల వారు ఏప్రిల్ 1 నుంచి ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 7తో ఈ ప్రక్రియ ముగుస్తుంది, అదే విధం గా.. అభ్యర్థులు తిరిగి చెల్లించని దరఖాస్తు రుసుమును ఏప్రిల్ 8లోగా చెల్లించాల్సి ఉంటుంది.

జనాభా ఆధారంగా : 50వేల జనాభా ఉంటే రూ.5 లక్షలు, 50వేలు- 5 లక్షల జనాభా వరకు రూ.7. 5లక్షలు, 5 లక్షలకు పైగా జనాభా ఉంటే రూ.10లక్షలుగా దరఖాస్తు రుసుములు నిర్ణయించారు. ఆన్లైన్ ప్రక్రియ ద్వారా అధిక మొత్తంలో పాడుకున్న అభ్యర్థికి ఏప్రిల్ 9న బార్ కేటాయిస్తారు. ప్రాంతాల వారీగా బార్ల వివరాలు, ఆఫ్ సెట్ ధరలు, గెజిట్ నోటిఫికేషన్ వివరాలు ఎక్సైజ్ శాఖ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచారు. ఇటు తెలంగాణలోనూ డిఫంక్ట్(నాన్ రెన్యూడ్) అయిన 40 బార్లను పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీ పరిధిలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండటం వల్ల ఆ ప్రాంతంలో మినహా రాష్ట్రంలోని మిగిలిన చోట్ల 25 బార్ల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయడానికి ఆసక్తిగల వ్యక్తుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది.

ఫీజుల ఖరారు : ఇందు కోసం దరఖాస్తు రుసుం రూ.లక్ష చొప్పున నిర్ణయించి.. ఈ నెల 26వ తేదీ వరకు దాఖలు చేయడానికి గడువు ఇచ్చారు. ఒక్కో బార్‌కు అక్కడి రాబడి ఆధారంగా చేసుకుని రూ.30 నుంచి రూ.44 లక్షల వరకు సంవత్సరం ఫీజు నిర్ణయించారు. ఇలా ఏడాదికి రూ.10 కోట్లకుపైగా ఆదాయం వస్తుందని అంచనా. ఆయా బార్లలో



మద్యం, బీర్ల అమ్మకాల వల్ల వచ్చే ఆదాయం ఇంకా ఎక్కువే ఉంటుంది. కాగా రాష్ట్ర వ్యాప్తంగా 2025-26లో రూ.27,623 కోట్ల ఆదాయం రాబట్టాలని ఎక్సైజ్ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఈసారి గత ఏడాదికంటే దాదాపు రూ.2 వేల కోట్ల వరకు అదనంగా లక్ష్యం నిర్ణయించారు. ఇటీవల బీర్ల ధరలు పెంచడ ంతో ప్రతి నెలా దాదాపు రూ.170 కోట్లకుపైగా ఆదాయం పెరుగుతుందని అంచనా. అంతేకాకుండా రాష్ట్రంలో అమ్మకాలు లేని దేశ, విదేశీ లిక్కర్, బీరు కంపెనీలు తమ బ్రాండ్ల మద్యం విక్రయించుకోవడానికి టీజీబీసీఎల్ దరఖాస్తులు స్వీకరిస్తోంది.

# పాస్టర్ ప్రవీణ్ కేసులో అనూహ్య ట్విస్ట్ - మరణానికి ముందు..!



అమరావతి :పాస్టర్ పగడాల ప్రవీణ్‌కుమార్ అనుమానాస్పద మృతి కేసులో కీలక అంశాలు వెలుగులోకి వస్తు న్నాయి. ఈ కేసును పోలీసులు పూర్తి సాంకేతికత... ఆధారాలతో విచారణ చేస్తున్నారు. కేసులోని చిక్కుముళ్లు ఒక్కొక్కటిగా వీడుతున్నాయి. సీసీ కెమేరాల్లో రికార్డు అయిన విజువల్స్ ఈ కేసులో కీలకంగా మారాయి. విజయవాడ రాకముందే ప్రవీణ్ బైక్ పై నుంచి పాస్టర్ ప్రవీణ్ పడిపోయినట్లు తాజాగా గుర్తించారు. టోల్ సిబ్బంది ఆయన గాయాలను శుభ్రం చేసారు. ఆయన మరణానికి ముందు ఏం జరిగిందనేది పోలీసులు పూర్తి స్థాయిలో సమాచారం సేకరిస్తున్నారు.

కీలక ఆధారాలు : పాస్టర్ పగడాల ప్రవీణ్‌కుమార్ అనుమానాస్పద మృతి కేసు విచారణలో కీలక అంశాలు బయటకు వస్తున్నాయి. హైదరాబాద్ నుంచి బైక్ పైన ప్రవీణ్ కుమార్ బయల్దేరిన సమయం నుంచి ప్రమాదం చోటు చేసుకున్న ప్రాంతం వరకు ఏం జరిగిందనేది పోలీసులు నిశితంగా సమాచారం సేకరిస్తున్నారు. సీసీ టీవీ ఫుటేజ్ ద్వారా ఆధారాలను గుర్తిస్తున్నారు. హైదరాబాద్ నుంచి బయలు దేరిన ప్రవీణ్ కుమార్ ఎన్టీఆర్ జిల్లాలోకి ప్రవేశించిన తర్వాత కీసర టోల్‌ప్లాజాలోకి రావడానికి ముందు ప్రమాదం బారిన పడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజీ తాజాగా వెలుగులోకి వచ్చింది. 24వ తేదీన ప్రవీణ్ విజయవాడలోని గొల్లపూడి వద్ద ఉన్న పెట్రోలు బంకుకు చేరుకునే సమయానికి గాయాలు ఉన్నట్టు అక్కడ సిబ్బంది పోలీసులకు వివరించా రు. దీనికి ముందే ఆయన బుల్లెట్‌పై నుంచి అదుపుతప్పి పడిపోయారు.

అదుపు తప్పి : ప్రవీణ కుమార్ కు సంబంధించి సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు విచారణ వేగవంతం చేసారు. జగ్గయ్యపేట వద్ద ముందుగా చిల్లకల్లు టోల్‌ప్లాజా వస్తుంది. ఇది దాటిన తర్వాత కీసర టోల్‌ప్లాజా. ప్రవీణ్‌కుమార్ 24వ తేదీ మధ్యాహ్నం 3.52 గంటలకు వేగంగా వస్తున్నట్టు సీసీ కెమెరాల్లో రికార్డయింది. సరిగ్గా మలుపు వద్దకు వచ్చేసరికి ఆయన అక్కడ వాహనాన్ని తిప్పలేదు. తిన్నగా వెళ్లిపోవడంతో జాతీయ రహదారికి పక్కన ఉన్న ప్రదేశంలో పడిపోయారు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాల ఫుటేజీలో కనిపిస్తున్నాయి. ప్రవీణ్ పడిపోయిన ప్రదేశానికి ముందు రెండో ఆటోలు ఉండడంతో మట్టి గాల్లోకి లేచిన దృశ్యాలు కనిపించాయి. దీన్ని టోల్‌ప్లాజా సిబ్బంది సైతం ధ్రువీకరించారు. బుల్లెట్‌పై నుంచి పాస్టర్ పడిపోవడంతో పెద్ద శబ్దం వచ్చింది. ఇది విన్న స్థానికులు అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు.

స్థానికుల సమాచారం : అదే సమయంలో ప్లాజా సిబ్బంది వెళ్లి పడిపోయిన ప్రవీణ్‌ను పైకి లేపి, బుల్లెట్‌పై కూర్చోబెట్టి నట్లు వెల్లడించారు. కీసర టోల్ వద్ద జరిగినట్టుగానే.. దీనికి ముందు మరో ప్రమాదం జరిగిందా అన్న సందేహం వ్యక్తమ వుతోంది. టోల్‌ప్లాజా, అంబులెన్స్ సిబ్బంది ఘటనాస్థలానికి వెళ్లి ప్రవీణ్ కు ఏమైనా గాయాలయ్యాయా అని పరిశీలించారు. కుడి చేతిపై గీసుకున్నట్టుగా గాయం ఉన్నట్టు గుర్తించారు. దీన్ని బట్టి చూస్తే చిల్లకల్లు-కీసర టోల్‌ప్లాజాల మధ్య ప్రవీణ్‌కు మరో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. విజయవాడ వైపునకు వస్తున్న క్రమంలో చిల్లకల్లు టోల్‌గేట్ దాటిన తర్వాత ప్రవీణ్ అదుపుతప్పి పడిపోయి ఉండొచ్చని దర్యాప్తు బృందాలు అనుమానిస్తున్నాయి. దీంతో, పూర్తి స్థాయిలో సమాచారం సేకరిస్తున్నారు. ఎఫ్ఎస్ఎల్ నివేదక ఈ కేసులో కీలకంగా మారుతోంది. దీంతో, పోలీసులు ఈ కేసు పూర్తి విచారణ తరువాత వివరాల వెల్లడించే అవకాశం కనిపిస్తోంది.

# టికెట్ లేకుండా హైదరాబాద్‌కు ట్రైన్ జర్నీ.. రూ.5 జీతంతో పని, కట్ చేస్తే కోట్లు సంపాదించాడు..!

హైదరాబాద్: ఆయన పుట్టింది ఆదిలాబాద్ అడవుల్లోని మారుమూల ఓ చిన్న కుగ్రామంలో. చదివింది కేవలం పదో తరగతి మాత్రమే. కానీ తాను అనుకున్న రంగంలో రాణించారు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చునని నిరూపించాడు. ట్రైన్ టికెట్‌కు కూడా డబ్బులు లేని రోజుల్లో టికెట్ తీసుకోకుండా హైదరాబాద్ నగరానికి వచ్చిన ఆయన రూ. 5 జీతంతో అంచలంచెలుగా ఎదిగారు. కష్టించేతత్వం, మంచి మనసుతో రూ. కోట్లకు పడగలెత్తారు. ఆయన మరెవరో కాదు నిలోఫర్ కేఫ్ యజమాని బాబూరావు. ఆయన ఎందరికో స్ఫూర్తిదాయకమైన ఆయన కథంటో ఇప్పుడు తెలుసుకుందాం.హైదరాబాద్ అంటే అందరికీ ఠక్కున గుర్తొచ్చేది చార్మినార్, బిర్యానీ, చాయ్ బిస్కెట్. నగరానికి కొత్తగా వచ్చేవారు కచ్చితంగా ఈ మూడింటిని ఆస్వాదించాల్సిందే. అంతలా అవి ప్రాచుర్యం పొందాయి. ఇక ఇటీవల హైదరాబాద్ ఛాయ్ అంటే అందరూ చెప్పే పేరు నిలోఫర్ కేఫ్. ఎప్పట్నుంచో ఈ కేఫ్ ఫేమస్ అయినా.. ఇటీవల హైటెక్ సిటీ ప్రాంతంలో కొత్త బ్రాంచ్ ఓపెన్ చేయటంతో దాని పేరు, బ్రాండ్ ఇమేజ్ మరింత పెరిగింది. దేశవ్యాప్తంగా నిలోఫర్ కేఫ్ పేరు మార్మోగుతోంది. దానికి కారణం హైటెక్ సిటీ కేఫ్ నెలవారీ రెంట్ అక్షరాల నెలకు రూ. 40 లక్షలు కావటమే.నిలోఫర్ కేఫ్ రెంట్ విషయం అటుంచితే దాని ఓనర్ గురించి తెలుసుకునేందుకు కూడా చాలా మంది గుగూల్‌లో వెతుకున్నారు. అయితే 'కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు' అన్న సామెతకు నిజమైన అర్థం చెప్పిన వ్యక్తిగా నిలోఫర్ కేఫ్ యజమాని బాబూరావు నిలిచిపోతారు. కష్టపడితే మనుషులు గొప్పస్థాయికి వెళ్తారని ఆయన నిరూపించారు. ట్రైన్‌లో టికెట్ కూడా లేకుండా ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్ నగర్ అడవుల్లోని మారుమూల లగ్గామ్ గ్రామం నుంచి హైదరాబాద్ నగరానికి వచ్చిన బాబూరావు అంచెలంచెలుగా ఎదిగి గొప్ప స్థాయికి చేరుకున్నాడు. రూ. 5 జీతంతో జీవనాన్ని ప్రారంభించిన ఆయన నేడు కోట్లకు



పడగలెత్తాడు.ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తన బాల్యం, పడిన కష్టాలు, చదువు, నిలోఫక్ కేఫ్ సెక్సెస్‌కు గల కారణాలు వెల్లడించారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబంలో పుట్టిన బాబూరావు.. చిన్నతనంలో చదువుకునేందుకు కూడా చాలా ఇబ్బందులు పడ్డారు. ఉచితంగా చదువుతు చెబుతున్నారని తెలిసి మహారాష్ట్రకు వెళ్లారు. అక్కడే హాస్టల్‌లో ఉంటూ 10వ తరగతి వరకు చదువుకున్నారు. ఆ సమయంలోనే ఖర్చుల కోసం చిన్న చిన్న పనులు చేసేవారు. టెన్త్ తర్వాత పైచదువులు చదివించే స్థోమత తల్లిదండ్రులకు లేకపోవటంతో హైదరాబాద్ నగరంలో పనికి వెళ్లాలని డిసైడ్ అయ్యారు.దాదాపు 40 ఏళ్ల క్రితం అలా టికెట్ లేకుండా హైదరాబాద్ నాంపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడే ఉన్న బట్టల దుకాణంలో సేల్స్‌మేన్ ఉద్యోగం కోసం అడిగాడు. అంతలోనే అక్కడకు ఒకరిద్దరు కస్టమర్లు రాగా.. తనకున్న వాక్చాతుర్యంతో బట్టలు విక్రయించాడు. అది చూసిన షాప్ యజమాని ఫిదా అయిపోయి రూ. 5 జీతం ఇచ్చాడు. అలా నగరానికి వచ్చిన బాబూరావు రూ. 5 జీతంతో తన జీవనాన్ని మ్మొదలుపెట్టారు. ఆ తర్వాత హొటల్‌లో పనిచేస్తే భోజనం, ఉండటానికి వసతి ఉంటుందని ఓ వ్యక్తి చెప్పటంతో కింగ్ కోఠి ప్రాంతంలోని ఓ హొటల్‌లో పనికి కుదిరారు.కింగ్ కోఠిలోని హొటల్‌కు వచ్చిన ఓ వ్యాపారి నిలోఫర్ హొటల్‌లో పని చేసేందుకు ఆఫర్ ఇచ్చారు. అలా నిలోఫర్ హొటల్‌లో క్యాష్ కౌంటర్‌పై పనికి కుదిరారు బాబూరావు. నిలోఫర్ హొటల్‌లో కష్టపడి పనిచేశారు. కౌంటర్ పనితో పాటు సప్లయ్, పూరీలు చేయటం, టేబుళ్లు క్లీన్ చేయటం వంటి ఇతర పనులు కూడా చేశారు. ఆ తర్వాత నిలోఫర్ హొటల్ యజమాని కేఫ్‌ను బేరం పెట్టారు. బాబూరావు కష్టాన్ని చూసి కేఫ్‌ను నువ్వే కొనుక్కో అని ఆఫర్ ఇచ్చాడు. అలా 1978లో లక్డీకపూల్‌లో నిలోఫర్ కేఫ్‌ను బాబూరావు సొంతం చేసుకున్నారు. ఆ తర్వాత నాలుగేళ్లకు బంజారాహిల్స్‌లో మరో బ్రాంచ్ ఓపెన్ చేశారు. రూ. 25 పైసలతో చాయ్ అమ్మకాలు మ్మొదలుపెట్టిన బాబూరావు.. ప్రస్తుతం రూ.999 ఒకటి చొప్పు టీ అమ్ముతున్నారు. ప్రస్తుతం నిలోఫర్ కేఫ్‌కు నగరంలో ఐదు బ్రాంచ్‌లు ఉన్నాయి.రోజువారీ టీ అమ్మకాలు 20,000 కప్పుల వరకు ఉంటాయి. బ్రాంచ్‌లను భట్టి ఒక్కో టీ రూ. 50 రూపాయల నుంచి రూ. 999 వరకు విక్రయిస్తున్నారు. ఆయన కేఫ్‌లో 700 మంది వరకు పని చేస్తుండగా.. వారి భోజనానికే రోజుకు రూ.3 లక్షల వరకు ఖర్చు చేస్తుంటారు. బాబూరావు దాతృత్వ సేవలోనూ ముందుంటారు. ప్రతిరోజూ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆసుపత్రుల వెలుపల 350-400 మందికి భోజనం పెడుతుంటారు. 2 వేల మందికిపైగా అంతిమ సంస్కారాలకు సహాయం చేశారు. అలా రోజుకూ రూ.5 జీతంతో జీవితాన్ని ప్రారంభించిన బాబూరావు నేడు కోట్లు సంపాదించారు. కష్టపడి పని చేస్తే ఏదైనా సాధించవచ్చునని నిరూపించాడు. సొంత కాళ్లపై నిలబడాలనుకునే ఎందరికో ఆదర్శంగా నిలిచారు.

# ఏపీతో పోలిస్తే తెలంగాణనే టాప్..



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో 2025 మార్చి నెలకు రూ. 3,116 కోట్ల జీఎస్టీ వసూలు అయ్యింది. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే 8.35 శాతం మేర అదనంగా జీఎస్టీ ఆదాయం వచ్చింది.2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి 31 తేదీ వరకూ రూ.33,660 కోట్ల జీఎస్టీ ఆదాయం వచ్చింది. 2025 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి రూ.44,825 కోట్ల గ్రాస్ జీఎస్టీ వసూళ్లు వచ్చాయి.ఏపీలో జీఎస్టీ వసూళ్లు అదరగొట్టాయి.. ఈ ఏడాది మార్చిలో జీఎస్టీ నికర వసూళ్లు రూ.3,116 కోట్లకు చేరింది. గత 11 నెలల్లో ఇదే అత్యధికం కాగా.. 2024 మార్చితో పోల్చితే ఈ ఏడాది మార్చిలో జీఎస్టీ నికర వసూళ్లు 8.35% ఎక్కువగా నమోదైంది. 'ఏపీలో 2024 అక్టోబరులో రూ.2,820 కోట్లు, నవంబరు- రూ.2,843 కోట్లు, డిసెంబరు- రూ.2,524 కోట్లు, 2025 జనవరి- రూ.2,904 కోట్లు, ఫిబ్రవరిలో రూ.2,937 కోట్ల చొప్పున జీఎస్టీ వసూలైంది' అని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు తెలిపారు. 2025 మొదటి త్రైమాసికంలో జీఎస్టీ వసూళ్లలో మంచి వృద్ధి కనిపించింది అన్నారు. అయితే 2017లో ఏపీ జీఎస్టీ చట్టం అమల్లోకి వచ్చినప్పటి నుంచి చూస్తే.. మార్చి నెలకు సంబంధించిన నికర జీఎస్టీ వసూళ్లలో ఈ ఏడాది మార్చిలోనే గరిష్ఠ ఆదాయం వచ్చింది.జీఎస్టీ మార్చి నెల వసూళ్లలో ఏపీకి రూ.4,033 కోట్లు రాగా.. తెలంగాణకు రూ.5,401 కోట్లు వచ్చాయి. 2024 మార్చితో పోలిస్తే ఏపీ వసూళ్లు 1 శాతం తగ్గితే.. తెలంగాణ వసూళ్లు మాత్రం యథాతథంగా ఉన్నాయి. ఐజీఎస్టీలో ఎస్‌జీఎస్టీ విభాగం పరిష్కారం తర్వాత ఏపీ ఖజానాకు రూ.33,301 కోట్లు వస్తే.. తెలంగాణకు రూ.44,025 కోట్లు వచ్చాయి. ఇందులో ఏపీలో 5%, తెలంగాణలో 8% వృద్ధి నమోదైనట్లు తెలిపారు. 2024 ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు తెలంగాణ నుంచి రూ.62,987 కోట్లు, ఆంధ్రప్రదేశ్ నుంచి రూ.44,825 కోట్లను కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ పన్ను విభాగాలు కలిపి సీజీఎస్టీ, ఎస్‌జీఎస్టీ, ఐజీఎస్టీ, సెస్ రూపంలో వచ్చాయి. గతేడాదితో పోలిస్తే ఈ వసూళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో 1.2%, తెలంగాణలో 5.1% వృద్ధి ఉంది.

**కేంద్రానికి ఏపీ రిక్వెస్ట్**

'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2024-25 సంవత్సరంలో చేసిన పనులకు రూ.2,916 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. 'మెటీరియల్' నిధులతో చేసిన పనులకు రూ.2,111 కోట్లు, ఉపాధి కూలీలకు రూ.805 కోట్లు రావలసి ఉందని పేర్కొంది. 2024-25 ఆర్థిక సంవత్సరం సోమవారంతో ముగిసిన నేపథ్యంలో 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు రాష్ట్రంలో చేపట్టిన ఉపాధి పనులు, వాటికి ఇప్పటి వరకు చేసిన చెల్లింపులు, రావలసిన నిధులపై సమగ్ర నివేదికను కేంద్రానికి పంపారు. ఈ బకాయిలు వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఉపాధి పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి కేంద్రం 15 కోట్ల పని దినాలు కేటాయించింది. ప్రభుత్వం నుంచి వెళ్లిన ప్రతిపాదనలపై మొదటి విడతగా కేంద్రం కేటాయింపులు చేసింది. అవసరాన్ని బట్టి మళ్లీ అదనపు బడ్జెట్ కేటాయించనుందని అధికారులు తెలిపారు' అని అధికారులు వెల్లడించారు.

# బాణసంచా గోడౌన్‌లో పేలుడు.. 21కి చేరిన మృతుల సంఖ్య..



న్యూఢిల్లీ : గుజరాత్ లోని దీసా పట్టణంలో మంగళవారం బాణసంచా గోడౌన్‌లో భారీ పేలుడు సంబంవించింది.. ఈ ప్రమాదంలో మృతి చెందినవారి సంఖ్య 21 చేరుకున్నట్లు అధికారులు ప్రకటించారు. మరో ఆరుగురికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స అందిస్తున్నారు. మరణించిన వారిలో ఐదుగురు పిల్లలు, ఐదుగురు మహిళలు కూడా ఉన్నట్లు తెలిపారు. వీరంతా మధ్యప్రదేశ్‌లోని హర్దా, దేవాస్ జిల్లాల నుండి వచ్చిన కార్మికులుగా అధికారులు నిర్దారించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. గోడౌన్‌లోని బాయిలర్ పేలడంతో పైకప్పు, కొన్ని గోడలు కూలిపోయాయి. సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసింది. పేలుడు ధాటికి గోడౌన్ స్లాబ్ కూలిపోవడంతో ప్రాణనష్టం జరిగినట్టుగా చెప్పారు. ప్రమాదానికి గల కారణాలను ఆరా తీసేందుకు ఫోరెన్సిక్ బృందాలు ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. గోదాంలో అక్రమంగా బాణసంచా నిల్వ చేస్తున్నట్టుగా పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కోసం ఐదు బృందాలను ఏర్పాటు చేశారు.ఇదిలా ఉంటే, ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధాని సహాయ నిధి నుంచి రూ.2లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.4లక్షల చొప్పున ఆర్థికసాయం ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50వేలు చొప్పున ప్రకటించారు.

# కేంద్రం ఆ రెండు నిర్ణయాలతో అమరావతికి మహర్దశ.. చంద్రబాబు రిక్వెస్ట్‌తో వాటన్నిటికి గ్రీన్ సిగ్నల్

అమరావతి : అమరావతికి కేంద్రం తీపికబురు చెప్పింది. ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ.. 140 మీటర్ల వెడల్పుతో భూమిని సేకరించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.మొదట 70 మీటర్ల వెడల్పు మాత్రమే అనుమతించినా.. భవిష్యత్ అవసరాలు దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని రిక్వెస్ట్ చేయడంతో పెంచారు. అలాగే రోడ్డు ఇరువైపులా సర్వీసు రోడ్ల నిర్మాణానికి కూడా లైన్ క్లియర్ చేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతికి సంబంధించిన ప్రాజెక్టులపై మరింత వేగం పెంచింది. కేంద్రం సహకారంతో అమరావతికి ఔటర్ రింగ్ రోడ్డు, కొత్త రైల్వే లైన్ సహా పలు ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అయితే తాజాగా అమరావతి ఓఆర్ఆర్ ప్రాజెక్టుకు సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది.. ఒక ముఖ్యమైన మార్పు జరిగింది. అమరావతి ఓఆర్ఆర్‌ను మొదట 70 మీటర్ల వెడల్పుతో ప్లాన్ చేశారు.. అందుకు తగిన విధంగా భూమిని తీసుకోవాలని అనుకున్నారు. కానీ ఏపీ ప్రభుత్వం 140 మీటర్లు వెడల్పుకు పెంచాలని కేంద్రాన్ని రిక్వెస్ట్ చేసింది. అయితే కేంద్రం 140 మీటర్ల వెడల్పుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. ఈ మేరకు భూ సేకరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.భవిష్యత్తులో ఓఆర్ఆర్‌ను విస్తరించడానికి, రైల్వే లైన్ నిర్మించడానికి వీలుగా ఉంటుందని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా కేంద్రాన్ని రిక్వెస్ట్ చేయడంతో లైన్ క్లియర్ చేశారు. ఈ మేరకు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్) త్వరలో ఆదేశాలు జారీ చేయనుంది. 2018లోనే అమరావతి ఓఆర్ఆర్ ప్లాన్ చేయగా.. అప్పటి టీడీపీ ప్రభుత్వం150 మీటర్ల వెడల్పుతో భూమిని తీసుకోవాలని భావించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 189.4 కి.మీ మేర 6 వరుసలతో ఓఆర్ఆర్ నిర్మాణానికి మోర్త్‌లోని ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే 70 మీటర్ల వెడల్పుతో మాత్రమే భూమిని తీసుకోవాలని.. ఇతర అవసరాలకు, రైల్వేలైన్, తాము భూమిని సేకరించబోమని.. రైల్వేశాఖను సంప్రదించాలని ఆ కమిటీ సూచించింది.ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అంశంపై కేంద్రానికి లేఖ రాశారు.. స్వయంగా కేంద్ర మంత్రి గడ్కరీతో మాట్లాడారు. భవిష్యత్తులో ఓఆర్ఆర్‌ను 10 వరుసలకు పెంచాల్సి వస్తుందని.. అప్పుడు భూ సేకరణకు ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు. అందుకే ఇప్పుడే 150 మీటర్ల వెడల్పుతో భూ సేకరణకు అనుమతివ్వాలని కోరారు. కేంద్రమంత్రి గడ్కరీ కూడా ఒప్పుకొని 140 మీటర్ల వెడల్పుతో భూమిని తీసుకోవడానికి అంగీకరించారు. అలాగే ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఓఆర్ఆర్‌కు అనుమతి ఇచ్చిన సమయంలో.. రాజధాని వైపు మాత్రమే సర్వీస్ రోడ్డును నిర్మించడానికి అంగీకరించింది. ఓఆర్ఆర్ కు బయటి వైపు అవసరం లేదని చెప్పింది. ఈ అంశంపైనా ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రి గడ్కరీతో మాట్లాడారు. రెండు వైపులా సర్వీస్ రోడ్లు ఉంటేనే ఓఆర్ఆర్ కు దగ్గరలో ఉన్న గ్రామాలు, పట్టణాల ప్రజలు రాకపోకలు సులువుగా ఉంటాయన్నారు. అయితే రెండు వైపులా సర్వీస్ రోడ్ల నిర్మాణానికి గడ్కరీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.ఈ మార్పులతో



అంచనా వ్యయం పెరుగుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ప్రకారం ఓఆర్ఆర్ నిర్మాణానికి రూ.16,310 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అందులో సివిల్ పనుల విలువ రూ.12,955 కోట్లు. 1,702 హెక్టార్ల భూమిని సేకరించాల్సి ఉంటుందని.. దీనికి రూ.2,665 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. అయితే ఈ అంచనాలు 70 మీటర్ల వెడల్పుతో భూమిని తీసుకుంటే అయ్యే ఖర్చు. ఇప్పుడు 140 మీటర్ల వెడల్పుతో భూమిని తీసుకోవడానికి కేంద్రం ఓకే చెప్పడంతో.. భూసేకరణకు అయ్యే ఖర్చు పెరుగుతుందని.. త్వరలో మోర్త్ నుంచి వచ్చే ఆదేశాల్లో పూర్తి వివరాలు ఉంటాయంటున్నారు.

# ఏపీలో వారు ఒక్కొక్కరికి రూ.లక్ష నుంచి రూ.50వేలు ఇస్తారు.. రూ. 3,220 కోట్లు విడుదల



అమరావతి : ఏపీ ప్రభుత్వం పేదల కోసం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఆదివాసీ గిరిజనుల ఇంటి నిర్మాణాలకు అదనంగా రూ.3,220 కోట్లు సాయం అందిస్తోంది. ఈ మేరకు రాష్ట్రంలో వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలను పూర్తి చేసేందుకు ఈ నిధులు అందజేస్తారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రస్తుతం అందుతున్న రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, ఆదివాసీ గిరిజనులు(పీవీటీజీ)కు రూ.లక్ష చొప్పున ప్రభుత్వం అందిస్తుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదలకు మరో తీపికబురు చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా ఎస్టీ, ఆదివాసీ గిరిజన (పీవీజీటీ), ఎస్సీ, బీసీ, లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వివిధ దశల్లో నిలిచిపోయిన 5.99 లక్షల ఇళ్లను పూర్తి చేయడానికి రూ. 3,220 కోట్ల అదనపు సాయం మంజూరు చేసింది. ఈ సాయాన్ని నాలుగు విడతలుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు. పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.. నిధులు విడుదల చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో అధికారులు కసరత్తు చేయగా.. ఇటీవల కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు.. ఇప్పుడు డబ్బులు కూడా విడుదల చేశారు.రాష్ట్రవ్యాప్తంగా గతంలో ఇళ్లు మంజూరైనా, వివిధ కారణాల వల్ల నిర్మాణాలు ఆగిపోయిన సంగతి తెలిసిందే. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిన తక్కువ ధర, నిర్మాణ సామగ్రి ధరలు పెరగడంతో ఇళ్ల పనులు నిలిచిపోయాయి. దీంతో లబ్ధిదారులు అప్పుల పాలై ఇళ్ల నిర్మాణాలను మధ్యలోనే ఆపేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేసింది. ఆగిపోయిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని నిర్ణయించారు. అందుకే ఆదివాసీ గిరిజన (పీవీటీజీ) లబ్ధిదారులకు రూ. లక్ష, ఎస్టీలకు రూ.75 వేలు, ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50 వేలు చొప్పున అదనంగా ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఈ అదనపు సాయాన్ని నాలుగు దశల్లో బేస్మెంట్, రూఫ్ లెవెల్, స్లాబ్ లెవెల్, ఇల్లు పూర్తయిన తర్వాత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు. దీనివల్ల లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇల్లు కట్టుకునే అవకాశం ఉంటుంది.. అలాగే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి.రాజబాబు సూచించారు. మధ్యలో ఆగిపోయిన సొంతింటి కలను నెరవేర్చుకోవాలని.. ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలన్నారు.పీఎంఏవై (1.0), ప్రధాన మంత్రి జన్‌మన్ పథకాల కింద 2016-2024 మధ్య కాలంలో బడుగులకు మంజూరు చేసిన 7.32 లక్షల ఇళ్లను పూర్తి చేయాల్సి ఉంది అన్నారు రాజబాబు. పథకాల ద్వారా మంజూరైన ఇళ్లను పూర్తి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మొత్తం మీద ఆదివాసీ గిరిజన, ఎస్టీ, ఎస్సీ, బీసీలకు ప్రభుత్వం అండగా నిలిచింది. వారు ఆగిపోయినక ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు అదనపు సాయాన్ని అందజేస్తోంది.. ఈ ఇళ్లను కూడా త్వరగా పూర్తి చేసేలా ప్లాన్ చేస్తున్నారు.

# ఏపీలో బర్డ్‌ఫ్లూతో రెండేళ్ల చిన్నారి మృతి.. ఈ తప్పు అసలు చేయొద్దు, ఆందోళన వద్దు



అమరావతి : ఏపీలో బర్డ్‌ఫ్లూ వైరస్ మళ్లీ కలకలం రేపింది. పల్నాడు జిల్లా నరసరావుపేటలో బర్డ్‌ఫ్లూ (ఎవియన్ ఇన్‌ఫ్లూయెంజా/హెచ్5ఎన్1) మరణం నమోదైంది. స్థానిక బాలయ్య నగర్‌కు చెందినరెండేళ్ల చిన్నారి బర్డ్‌ఫ్లూతో చనిపోయినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు ధ్రువీకరి ంచారు. గత నెలలో చిన్నారి అనారోగ్యానికి గురికావడంతో కుటుంబసభ్యులు ఆమెను చికిత్స కోసం మంగళగిరిలోని ఎయిమ్స్‌లో చేర్పించారు. ఆ చిన్నారి అక్కడ చికిత్స పొందుతూ మార్చి 16న ప్రాణాలు విడిచింది.ఆంధ్రప్రదేశ్‌లో తొలి బర్డ్‌ఫ్లూ మరణం కలకలం రేపింది. పల్నాడు జిల్లా నరసరావుపేటలో రెండేళ్ల చిన్నారి బర్డ్‌ఫ్లూ వైరస్‌తో ప్రాణాలు కోల్పోయింది. ×జవీ= (భారత వైద్య పరిశోధన మండలి) కూడా బర్డ్‌ఫ్లూ కారణమని తేల్చింది. మార్చి 16న బాలిక మరణించగా.. కొన్ని పరీక్షల తర్వాత ఈ విషయాన్ని ధ్రువీకరించారు. రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూతో మరణించిన మొదటి కేసు ఇదేకాగా.. ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం తెలిపింది. పచ్చి కోడి మాంసం తినడం, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్ల చిన్నారి చనిపోయిందని వైద్యులు నిర్ధారించారు. నరసరావుపేటకు చెందిన రెండేళ్ల చిన్నారి జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడింది. చిన్నారి ముక్కు కారడం, మూర్ఛ, విరేచనాలు, ఆహారం తినలేని పరిస్థితి ఎదురైంది. పాపను మార్చి 4న మంగళగిరిలోని ఎయిమ్స్‌కు తీసుకొచ్చారు. అక్కడ డాక్టర్లు ఆక్సిజన్ పెట్టి చికిత్స చేసినా ఫలితం లేకపోయింది. మార్చి 7న పాప గొంతు, ముక్కు నుంచి స్వాబ్ నమూనాలు సేకరించారు. ఎయిమ్స్‌లోని వీఆర్‌డీఎల్‌లో పరీక్షించగా ఇన్‌ఫ్లుయెంజా ఎ పాజిటివ్‌గా తేలింది. అనంతరం మార్చి 15న మరోసారి శాంపిల్‌ను స్వీకరించి ఢిల్లీలో పరీక్షించారు. మార్చి 16న పాప చనిపోగా.. ఐసీఎంఆర్ అప్రమత్తమైంది. మార్చి 24న స్వాబ్ నమూనాలను పుణెలోని ఎన్ఐవీ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ వైరస్‌లపై పరిశోధనలు చేసే సంస్థ)కి పంపించగా.. అక్కడ హెచ్5ఎన్1 వైరస్‌గా తేల్చారు.వైద్యారోగ్య శాఖ అధికారులు చిన్నారి కుటుంబ సభ్యులను ప్రశ్నించారు. బాలిక పెంపుడు కుక్కలు, వీధి కుక్కలతో ఆడుకునేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. పాపకు ఫిబ్రవరి 28న జ్వరం వచ్చిందని.. అంతకు రెండు రోజుల ముందు పచ్చి కోడి మాంసం తిన్నట్లు చిన్నారి తల్లి తెలిపారు. కోడి కూర కోసే సమయంలో పాప అడిగితే ఒక ముక్క ఇస్తే తిందని.. ఆ తర్వాతే జబ్బు పడింది అన్నారు. గతంలోనూ ఓసారి ఇలాగే ఇచ్చామని.. ఉడికించిన మాంసం తిన్న తమకెవరికీ ఆరోగ్య సమస్యలు రాలేదన్నారు.పల్నాడు జిల్లాలో ఎక్కడా బర్డ్‌ఫ్లూ వైరస్ వ్యాప్తి లేదని పశు సంవర్ధక శాఖ అధికారులు చెప్పారు. బాధిత కుటుంబం ఇంటికి కిలోమీటరు దూరంలో మాంసం దుకాణం ఉందని గుర్తించారు. చిన్నారి ఇంటి దగ్గర వైద్య ఆరోగ్యశాఖ జ్వర సర్వే చేసింది. అనుమానిత లక్షణాలున్న వారు ఎవరూ లేరని తేల్చింది. ఇలాంటి కేసులేవీ నమోదు కాలేదని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. వైద్యారోగ్య శాఖ ప్రత్యేక అధికారి నరసరా వుపేటకు వెళ్లి కుటుంబ సభ్యులను, స్థానికులను ప్రశ్నించారు.'ప్రజలు కోడిమాంసం, గుడ్లను 100 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఉడికించి తినాలి. జబ్బు పడిన పక్షులు, జంతువులకు దూరంగా ఉండాలి.. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే వృద్ధులు, పిల్లలను బర్డ్‌ఫ్లూ ఉన్న ప్రాంతాలకు వెళ్లకుండా చూడాలి. జ్వరంతోపాటు జలుబు, దగ్గు ఉంటే వెంటనే డాక్టర్‌ను కలవాలి. కొవిడ్ సమయంలో మాదిరిగా ఆక్సిజన్ స్థాయిలను చూసుకోవాలి. ముఖ్యంగా పచ్చి మాంసం తినడం, జబ్బు పడిన పక్షులకు దూరంగా ఉండటం చాలా ముఖ్యం. ఏదైనా అనుమానం వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి' అని అధికారులు సూచిస్తున్నారు.

# How Is Kodali Nani Doing?



Kodali Sri Venkateswara Rao, who is widely famous in the Telugu states as Kodali Nani had recently undergone a medical situation as he suffered a heart attack.Incidentally, Nani was shifted to a private hospital in Mumbai yesterday where he was being treated for advanced Heart conditions as he required an immediate surgery.Nani had one of the most reputed surgeons in the country at his disposal at the famous Asian Hospital in Mumbai. The surgery reportedly happened today, and it is being reported that Nani is doing perfectly fine for now.Apparently, the surgery went well and Nani is out of any immediate danger. There are reports that he had undergone a bypass surgery and the three valves that had caused the original heart attack are now being created with adequate medical apparatus.Now that Nani is back to normal, and his vital parameters are regaining, his fans are breathing a sigh of relief. It can also be noted that YSR Congress supporters and followers were anxious about the well-being of Nani considering the fact that he is one of the most trusted leaders for YS Jagan.Now that Nani has been successfully operated and is out of any immediate heart condition danger he is likely to return to Hyderabad and subsequently to Andhra Pradesh in the due course.

## Aaryapriya Bhuyan's Instant Rise



In the age of digital communication, the influence of social media platforms in catapulting individuals to fame is undeniable. A prime example of this phenomenon is observed in Aaryapriya Bhuyan, a fan of the Chennai Super Kings, who gained widespread attention following a match against Rajasthan. Her spontaneous reaction, captured during a high-stakes moment of the game, notably when MS Dhoni was dismissed on the first ball of the final over, resulted in her becoming an overnight sensation. This instance not only reflects the instantaneous nature of viral fame but also the passion embedded within sports culture.Bhuyan's expression of frustration, communicated through a distinct hand gesture, resonated with many, propelling the clip to viral status across social media platforms. The immediate outcome was a dramatic surge in her online following, with her Instagram account experiencing a growth from 16,000 to 100,000 followers in a very short span. This leap in popularity underscores the swift impact that viral content can have on an individual's social media presence, transforming them into celebrities within the digital realm.Despite the celebratory narrative of sudden fame through social media, there exists a critical discourse surrounding the ethics of such phenomena. Questions are being raised about the rationale behind elevating ordinary individuals to heights of popularity based on fleeting moments captured online. Critics argue that the rapid ascent to fame of individuals like Bhuyan, spurred by a single viral video, reflects a broader cultural shift towards valuing instant recognition above other achievements. This critique points towards a deeper contemplation about the values and implications of fame in the era of ubiquitous digital connectivity.In conclusion, the story of Aaryapriya Bhuyan's rise to social media stardom following a viral moment during a cricket match encapsulates the power of digital platforms in shaping public narratives and individual destinies. While her newfound fame exemplifies the potential for viral content to alter lives overnight, it also sparks a conversation on the nature of celebrity and influence in the digital age. As platforms continue to evolve, so too will the dynamics of fame and recognition, challenging traditional perceptions of value and success in the public eye.

## Norovirus Outbreak Hits Queen Mary 2 Cruise



A recent outbreak of norovirus on the Queen Mary 2 luxury cruise ship has resulted in over 200 passengers and crew members falling ill. The US Centers for Disease Control and Prevention (CDC) disclosed this information, highlighting the extent of the illness aboard the vessel. The Queen Mary 2, operated by Cunard Lines, embarked on its journey to the Eastern Caribbean from Southampton on March 8, with a total of 2,538 passengers and 1,232 crew onboard. The cruise, scheduled for a 29-day trip, is expected to conclude on April 6 in Southampton, having docked in New York on March 18 where the virus is suspected to have spread.Norovirus, commonly known as the "vomiting bug," is a highly contagious virus that affects individuals of all ages. The American CDC explains that it spreads predominantly through contaminated food and can cause symptoms such as diarrhea, vomiting, abdominal pain, nausea, fever, headache, and body aches. These symptoms typically emerge within 12 to 48 hours following infection and can persist for up to three days. While most individuals recover without the need for treatment, the elderly, young children, and those with pre-existing health conditions are particularly susceptible to dehydration. It is noteworthy that recovery is generally achievable within three days, as stated by health experts.The measures taken to contain the outbreak and ensure the health and safety of all aboard the Queen Mary 2 have been proactive. According to Cunard Lines, treatment is being provided to those affected by the norovirus, and comprehensive sanitization efforts are underway to halt further spread of the virus. The cruise line has also implemented additional precautions to safeguard against future outbreaks. As the ship continues its voyage through the North West Atlantic Ocean towards Southampton, the health of its passengers and crew remains a top priority.In conclusion, the outbreak of norovirus on the Queen Mary 2 has put both passengers and crew under significant duress, prompting immediate action from Cunard Lines to manage the situation. With the implementation of treatment and preventive measures, the cruise line is determined to ensure the wellbeing of all individuals on board as they make their way back to Southampton. This incident serves as a reminder of the importance of maintaining stringent health and safety standards in the cruise industry.

## Mahfuz Alam Accuses Sheikh Hasina of Plotting from India



In a striking declaration, Mahfuz Alam, the advisor to Bangladesh's interim government, has accused former Prime Minister Sheikh Hasina of plotting against her nation from India. Alam's claims extend further, alleging that Hasina, alongside approximately 100,000 members of her Awami League party, have sought refuge in India. This assertion was made during a program in Dhaka designed to commemorate Ramadan, where discussions took place with relatives of individuals who either disappeared or were killed under Hasina's administration. Alam voiced his criticism of Hasina, stating, "Hasina committed many crimes in the country as revenge for the murder of her parents. She did not hesitate to kill those who opposed her. Between 2013-14, a large number of missing incidents took place when people were fighting for their right to vote. They are still untraceable. She committed many atrocities to cripple the electoral system," highlighting the severe nature of the allegations against the former leader.The accusations levelled by Alam include a detailed criticism of Hasina’s reign, particularly focusing on the disappearances and deaths of opposition members. He contended that during Hasina's time in power, a significant number of people fighting for their democratic right to vote went missing, with many of these cases remaining unsolved. Alam expressed, "Those who opposed the Awami League were branded as terrorists and militants and made to disappear. Now they are plotting against Bangladesh from India. Along with Hasina, nearly 100,000 Awami League activists have fled to that country. It is unfortunate that India is providing them shelter," indicating a serious breach of political and human rights during her term.Sheikh Hasina, who reportedly left Bangladesh for India on August 5th last year amidst escalating protests over reservations, has become the subject of criminal proceedings along with her cabinet members, advisors, and military officers. Presently, she faces over 100 criminal charges in Bangladesh. The International Crimes Tribunal (ICT) has notably issued an arrest warrant for her, signifying the gravity of the accusations against her and her associates.Alam's charges against Hasina and her supporters point to a deep-rooted political crisis in Bangladesh, suggesting that the former prime minister and a substantial portion of the Awami League have not only fled the country but are also orchestrating plots against it from abroad. This situation raises concerns about the stability of Bangladesh's political landscape and the future relations between Bangladesh and India, especially considering the alleged refuge provided to Hasina and her followers by India.

# Indian Hoteliers and the Changing U.S. Hotel Industry



The narrative of the U.S. hotel industry is significantly shaped by the presence of Indian hotel proprietors, who have come to own a considerable portion of budget and mid-scale hotels. Their influence is undeniable, yet it has sparked a series of debates among the more established American hotel owners. These debates are not just about the numbers; concerns are raised about cost-cutting measures and a reluctance to invest in property upgrades, which some argue could drag the industry's standards lower. This situation has given birth to a term used by insiders, "Indian Mentality" or IM, which suggests a focus on immediate survival over long-term growth. Furthermore, there's a belief that Indian owners prefer to keep business within their community, particularly among Patel families, creating a network that is difficult for outsiders to penetrate.This dynamic has led to a discernible tension between American-born hoteliers and their Indian counterparts. However, the underlying issues may transcend simple business disagreements. History shows that immigrant communities often shake up industries by introducing new practices and leveraging close-knit community ties for business advantage. Indian hoteliers have been no exception, applying rigorous cost management and relying on family networks to thrive. Their success stories, borne out of hard work and sacrifice, highlight a different approach but with effective outcomes nonetheless. The realignment within the hotel sector is indicative of broader changes, where adaptability is key, and those resistant to change risk being left behind.The essence of the ongoing debate in the hotel industry is not about who owns the hotels but rather about ensuring the industry evolves in a manner beneficial to all stakeholders employees, guests, and businesses. The focus should be on improving the quality of service, ensuring fair wages for workers, and reinvesting in the properties. The contention between Indian and American hotel owners symbolizes a broader struggle over the future direction of the hotel business. It's a question of who will lead the way in building a better future for the industry. The real challenge lies not in the nationality of the owners but in how the business is conducted to meet the needs of the modern world.In conclusion, the transformation within the U.S. hotel industry, marked by the significant role of Indian proprietors, is a reflection of broader societal shifts. The debates and tensions arising from this change are less about the origins of the hotel owners and more about the strategies for success in a competitive landscape. The industry stands at a crossroads, with the ultimate goal being a sustainable model that benefits all involved.

## Visa Revoked: DUI Arrest Sparks Immigration Debate



...A University of Minnesota graduate student had their F-1 visa revoked following a DUI arrest, leading to detention by U.S. Immigration and Customs Enforcement (ICE). While initial rumors linked the arrest to campus protests, the U.S. Department of Homeland Security clarified it was solely due to the DUI offense.U.S. law allows visa revocation for DUI arrests, with potential consequences for green card applications and permanent residency. Legal experts warn that even a single offense can impact immigration status. The case has drawn concern from the academic community, with university officials and Senator Tina Smith criticizing ICE's lack of transparency.This incident is part of a broader trend of heightened scrutiny on international students, with over 300 student visas recently revoked. The case underscores the severe immigration consequences of DUI offenses and raises concerns over due process and communication in visa enforcement.

## H-1B Visa: Changes in Demand and Selection




The H-1B visa, vital for U.S. companies in sourcing skilled professionals from abroad, particularly benefits sectors like technology, healthcare, and education. Its demand has led to the implementation of a lottery system by the U.S. Citizenship and Immigration Services (USCIS) to manage the selection of candidates fairly. Notably, there has been a decline in the number of H-1B registrations, with figures falling from 758,994 in FY 2024 to 442,000 for FY 2026, marking a significant drop in interest or availability for this route.In a bid to streamline the H-1B visa lottery process and make it more equitable, USCIS introduced a beneficiary-centric system, ensuring that each candidate is entered into the lottery only once. This move has notably increased the chances of selection to 40%, up from the previous 30%. Additionally, to manage operational costs and dissuade frivolous applications, there's been a considerable hike in the registration fee for H-1B visas, from a mere $10 to $215.Starting from April 1, 2025, employers whose candidates have been picked in the lottery have a 90-day time frame to submit their petitions. This structured timeline underscores the importance of preparedness among companies seeking to hire foreign talent. The fluctuation in the denial rates of H-1B petitions over the years reflects the changing landscape of immigration policies, with a noted increase in rejections in 2018 due to stricter regulations. However, by 2024, a decline in denial rates was observed, especially among large corporations equipped with robust legal teams.The dominance of the technology and science fields in the H-1B approval rates underscores the critical role this visa plays in filling specialized positions within these industries. Following closely are the education and healthcare sectors, further highlighting the H-1B program's contribution to addressing talent shortages across critical areas of the U.S. economy.To sum up, the H-1B visa program continues to be a cornerstone for U.S. employers in attracting top-tier talent from around the globe, despite recent adjustments in registration numbers, fees, and selection processes. Its enduring significance across tech, healthcare, and education sectors showcases its role in bolstering the U.S. workforce with skilled professionals.

## April Fool Prank: Nityananda Is Alive?



Self proclaimed godly man, Nityan anda is usually not short of controversies. Something of this sort happened again yesterday as rumors were strategically spread saying he might be dead. But it turned out that this was just an April fools prank.On April 1, 2025, representatives of self-proclaimed godman Nithyananda issued a statement refuting widespread rumors about his death.They asserted that he is "safe and active," dismissing reports that had been circulating on news portals and social media. The rumors, which quickly gained traction online, led to speculation about his whereabouts and health.Nithyananda, who fled India in 2019 amid allegations of rape and sexual abuse, has since claimed to have founded a sovereign nation called 'Kailasa.'The timing of the death rumors, coinciding with April Fools' Day, has led many to believe that it was a hoax. However, some reports suggested that the speculation arose due to his prolonged absence and lack of recent appearances. His representatives moved swiftly to quash the rumors, reaffirming that he is alive and continues his activities.This is not the first time that reports about Nithyananda's whereabouts have sparked controversy. Indian authorities have been attempting to track him down since he fled the country, but he continues to remain elusive, making occasional online appearances from undisclosed locations.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM










# కెప్టెన్సీలో చరిత్ర సృష్టించిన శ్రేయస్ అయ్యర్.. ధోనీ రికార్డ్ బ్రేక్!



....కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో కొత్త రూపు సంతరించుకుంది పంజాబ్ కింగ్స్ జట్టు. ఈ ఐపీఎల్ సీజన్ లో దూసుకెళ్తోంది. మొదటి మ్యాచులో గుజరాత్ టైటాన్స్ ను ఓడించిన ఆ జట్టు.. ఇప్పుడు రెండో మ్యాచులోనూ మరింత దూకుడుగా ఆడి లక్నోను దాని సొంతగడ్డపై చిత్తుగా ఓడించింది. పాయింట్ల పట్టికలోనూ రెండో స్థానానికి దూసు కెళ్లింది. ఈ క్రమంలోనే కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ చరిత్ర సృష్టించాడు. సీఎస్కే స్టార్ బ్యాటర్ ధోనీ సాధించిన రికార్డును బ్రేక్ చేశాడు.

**రికార్డు ఏంటంటే**

కెప్టెన్ గా శ్రేయస్ అయ్యర్ కు ఇది వరుసగా ఎనిమిదో విజయం కావడం విశేషం. ఇందులో గతేడాది కేకేఆర్ తరఫున సారథిగా ఆరు విజయాలు సాధించాడు. ఇక ఇప్పుడు పంజాబ్ తరఫున కెప్టెన్ గా రెండు విజయాలను అందుకున్నాడు. తద్వారా షేన్ వార్న్ రికార్డుతో సమంగా నిలవంగా ధోనీ రికార్డును అధిగమించాడు. అంతకుముందు మహీ కెప్టెన్ గా ఏడు వరుస విజయాలతో మూడో స్థానంలో నిలిచాడు. గౌతమ్ గంభీర్ 10 వరుస విజయాలతో అగ్రస్థానంలో ఉన్నాడు.

**కెప్టెన్ గా ఎక్కువ వరుస విజయాలు అందుకున్న ఆటగాళ్లు వీరే..**

10 - గౌతమ్ గంభీర్ (కోల్‌కతా నైట్ రైడర్స్) - 2014-15
8 - షేన్ వార్న్ (రాజస్థాన్ రాయల్స్) - 2008
8 - శ్రేయస్ అయ్యర్ (కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్) - 2024-25
7 - ధోనీ (చెన్నై సూపర్ కింగ్స్ ) - 2013
6 - గౌతమ్ గంభీర్ (కోల్‌కతా నైట్ రైడర్స్) - 2012
6 - ధోనీ (చెన్నై సూపర్ కింగ్స్) - 2014
6 - కేన్ విలియమ్సన్ (సన్ రైజర్స్ హైదరాబాద్) - 2018
6 - ధోనీ (చెన్నై సూపర్ కింగ్స్) - 2019
6 - ఫాఫ్ డుప్లెసిస్ (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు) - 2024

# ప్రతీకారం తీర్చుకున్న పంజాబ్ కింగ్స్!



ఐపీఎల్ 2025లో భాగంగా తాజాగా జరిగిన మ్యాచులో విజయం అనంతరం లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ పై సెటైర్లు వేసింది పంజాబ్ కింగ్స్. వేలం సమయంలో పంత్ అన్న మాటలను తిప్పి కొడుతూ ట్రోల్ చేసింది. ప్రస్తుతం ఈ విషయం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఇంతకీ పంజాబ్ కింగ్స్ ఏం అన్నదంటే?తాజాగా జరిగిన మ్యాచులో పంజాబ్ కింగ్స్ తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించి.. లక్నో జట్టును 8 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించింది. ముఖ్యంగా లక్నో కెప్టెన్ పంత్ ఈ సీజన్ లో దారుణంగా విఫలమవుతూ వస్తున్నాడు. ఈ సీజన్ తొలి మ్యాచులో డకౌట్ అయిన అతడు, రెండో మ్యాచులో 15 పరుగులే చేశాడు. ఇక ఇప్పుడు మూడో మ్యాచులో కేవలం రెండు పరుగులే చేసి పెవిలియన్ చేరాడు. దీంతో అతడిపై దారుణంగా ట్రోల్స్ వస్తున్నాయి.

**అతడు తుస్సు.. ఇతడు సూపర్ హిట్..**

ఎందుకంటే లక్నో.. పోటీ పడి మరీ ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర రూ.27 కోట్లకు పంత్ ను కొనుగోలు చేసింది. అతడు తమ జట్టను సమర్థవంతంగా ముందుకు నడిపించి విజయాన్ని అందిస్తాడని భావించి ఈ ధరకు దక్కించుకుంది. కానీ పంత్.. అటు కెప్టెన్‌గా, ఇటు బ్యాటర్‌గా విఫలమవుతున్నాడు. ఇదే సమయంలో పంజాబ్.. పంత్ కోసం పోటీ పడినప్పటికీ.. చివరికి శ్రేయస్ అయ్యర్ ను రూ.26.75 కోట్లకు సొంతం చేసుకుంది. అంచనాలకు తగ్గట్టే ఈ సీజన్‌లో రెండు మ్యాచులు ఆడిన పంజాబ్ కింగ్స్ రెండింటిలోనూ గెలుపొందింది. రెండు మ్యాచ్‌లలోనూ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ అద్భుతంగా రాణించాడు. గుజరాత్ టైటాన్స్‌పై 97 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన అతడు.. లక్నోపై కూడా 52 పరుగులతో నాటౌట్‌గా నిలవడం విశేషం.

**పంత్ పై రివర్స్ కౌంటర్..**

అయితే మొదటగా వేలం పాట ముగిసిన తర్వాత.. పంత్, పంజాబ్ కింగ్స్ పై సెటైర్లు వేశాడు. తనకున్న ఒకే ఒక్క టెన్షన్ పంజాబ్ కింగ్స్ అని, ఆ జట్టు తనను ఎక్కడ కొనుగోలు చేస్తుందోనని టెన్షన్ పడినట్లు చెప్పాడు. ఇప్పుడా మాటలనే తిప్పి కొట్టింది పంజాబ్ కింగ్స్. సరైన సమయం కోసం వేచి ఉండి మరీ కౌంటర్ ఇచ్చింది. “మాకున్న టెన్షన్ వేలంలోనే అయిపోయింది” అంటూ బదులిచ్చింది. దీంతో క్రికెట్ అభిమానులంతా తెగ నవ్వుకుంటున్నారు. ఈ పోస్ట్ ను బాగా ట్రోల్ చేస్తున్నారు.

# సమంతను చూసైనా మిగిలిన వాళ్లు రెస్పాండ్ అవుతారా?



వీలైనంత వరకు ఎవరూ వివాదాలను కొని తెచ్చుకోరు. సినీ సెలబ్రిటీలు కూడా అంతే. వివాదమయ్యే విషయాలపై మాట్లాడి అనవసరంగా సమస్యలను తెచ్చుకోవడం ఎందుకని దాని గురించి పెద్దగా స్పందించరు. కానీ సౌత్ స్టార్ హీరోయిన్ సమంత మాత్రం అలా కాదు. ప్రస్తుతం తెలంగాణలో అందరూ ఫైట్ చేస్తున్న అంశంపై సమంత కూడా గొంతు విప్పింది.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూవివాదం గురించి తెలంగాణలో పెద్ద రచ్చ జరుగుతున్న విషయం తెలిసిందే. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్ కు ఆనుకున్న ఉన్న 400 ఎకరాల భూమి తమ యూనివర్సిటీకి చెందినది స్టూడెంట్స్ అంటుంటే, దానికి యూనివర్సిటీకి ఎలాంటి సంబంధం లేదు అది ప్రభుత్వానికి సంబంధించిన భూమి అని గవర్నమెంట్ చెప్తోంది.ఈ విషయంలో విద్యార్థులు నిరసనలకు దిగి ఆందోళనలు చేస్తున్నారు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవేమీ పట్టించుకోకుండా అటవీ నిర్మూలనను చేపట్టింది. తాజాగా ఈ విషయంలో సినీ నటి సమంత సోషల్ మీడియాలో స్పందించింది. ఓ వైపు నిరసనలు కొనసాగుతున్నప్పటికీ, ఆ ప్రాంతంలోని చెట్లను నరికేయడానికి సుమారు 400 బుల్డోజర్లను రంగంలోకి దింపారని ఆందోళన వ్యక్తం చేసింది.అటవీ ప్రాంతాన్ని నిర్మూలించడం ద్వారా మరో 4 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశముందని హెచ్చరిస్తోన్న సమంత, ఎన్నో అడవి జంతువులకు, పక్షులకు నిలయమైన అడవిని రక్షించాలని కోరింది. ఈ విషయమై స్టార్ హీరోయిన్లు పెద్దగా స్పందించనప్పటికీ సమంత స్పందించి ముందుకు రావడంపై నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న సమంత గట్స్ చూసి అందరూ సంతోషిస్తున్నారు. సమంతను చూసి అయినా మిగిలిన స్టార్ సెలబ్రిటీలు ఈ విషయంపై గొంతు విప్పితే బావుంటుందని అందరూ అభిప్రాయపడుతున్నారు. కాగా ఈ విషయమై ఇప్పటికే టాలీవుడ్ నుంచి నాగ్ అశ్విన్, తరుణ్ భాస్కర్, ప్రియదర్శి, ఈషా రెబ్బా, వేణు ఉడుగులు, ప్రకాష్ రాజ్, రేణూ దేశాయ్ స్పందించి, అడవీ నిర్మూలనను జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఆమె చేతుల్లోనే శ్రీలీల భవిష్యత్తు..?



కెరీర్ లో వచ్చీ రాగానే సూపర్ సక్సెస్ లు అందుకున్న శ్రీలీల ఆ క్రేజ్ తో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. అంతేనా వరుస స్టార్ ఛాన్స్ లతో అదరగొట్టేస్తుంది. ధమాకా హిట్ తో వరుసగా ఐదారు సినిమాల ఆఫర్లు రాగా మరో ఆలోచన లేకుండా అమ్మడు సినిమాలు చేస్తూ వచ్చింది. ఐతే వాటిలో అమ్మడికి సక్సెస్ ఇచ్చిన సినిమాలు చాలా తక్కువ. బాలయ్యతో చేసిన భగవంత్ కేసరి హిట్ కాగా మహేష్ బాబుతో చేసిన గుంటూరు కారం సినిమా కాస్త పర్వాలేదు అనిపించుకుంది.అనతికాలంలోనే సూపర్ క్రేజ్ తెచ్చుకుని డ్యాన్సుల్లో తన టాలెంట్ చూపిస్తున్న శ్రీలీల ఈమధ్యనే వచ్చిన రాబిన్ హుడ్ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకుంది. ఐతే సినిమా మీద అంచనాలు ఎక్కువ అవ్వడంతో పాటు వెంకీ కుడుముల, నితిన్ కాంబో సినిమా పై క్రేజ్ ఎక్కువ అవ్వడం వల్ల సినిమాకు మిశ్రమ స్పందన వచ్చింది. ఐతే ఈ సినిమా తో తెలుగులో హిట్టు కొట్టేద్దాం అనుకున్న శ్రీలీలకు షాక్ తగిలింది.ఇక నెక్ట్స్ మాస్ మహారాజ్ తో మాస్ జాతర సినిమా చేస్తుంది శ్రీలీల. ఈ సినిమాతో అయినా అమ్మడు సూపర్ హిట్ కొడుతుందేమో చూడాలి. ఐతే శ్రీలీల ప్రస్తుతం తమిళంలో కూడా ఒక సినిమా చేస్తుంది. అక్కడ స్టార్ హీరో శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో నటిస్తుంది అమ్మడు. తమిళ్ లో చేస్తున్న తొలి సినిమా అవ్వడంతో పరాశక్తి మీద చాలా హోప్స్ పెట్టుకుంది శ్రీలీల. మరోపక్క తెలుగులో కెరీర్ ఆశించిన స్థాయిలో లేదు అందుకే అమ్మడు పరాశక్తి మీద ఫుల్ ఫోకస్ చేస్తుంది.పరాశక్తి సినిమాను సుధ కొంగర డైరెక్ట్ చేస్తున్నారు. ఈ సినిమా పీరియాడికల్ మూవీగా రాబోతుంది. స్టూడెంట్ లీడర్ గా శివ కార్తికేయన్ అదరగొట్టబోతున్నాడు. మరి పరాశక్తి సినిమా శ్రీలీలకు సక్సెస్ అందిస్తుందా లేదా అన్నది చూడాలి. శివ కార్తికేయన్ తో పాటుగా ఈ సినిమాలో జయం రవి విలన్ గా నటిస్తున్నాడు. సినిమాలో అథర్వ కూడా ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తున్నాడు.రీసెంట్ గా రిలీజైన పరాశక్తి గ్లింప్స్ సినిమాపై అంచనాలు పెంచింది. మరి శ్రీలీలకు ఈ మూవీ అమ్మడి కెరీర్ సక్సెస్ మేనియా కొనసాగించేందుకు హెల్ప్ చేస్తుందా లేదా అన్నది చూడాలి.

# కమిట్‌మెంట్ అడిగారంటూ ఓపెనైన నటి

టాలీవుడ్ లో వరుస చిత్రాల్లో నటిస్తోంది రెబా మోనికా జాన్. జారుకండి అనే తమిళ చిత్రంతో కెరీర్ ప్రారంభించిన రెబా తెలుగులోను పలు చిత్రాల్లో నటించింది. శ్రీవిష్ణు సమాజవరగమనలో నటించింది. ఇటీవలే మ్యాడ్ స్క్వేర్ లో చిన్న పాత్రలో నటించింది. కానీ పెద్ద ఇంపాక్ట్ చూపించింది. ఈ సందర్భంగా మ్యాడ్ స్క్వేర్ లో అవకాశం కల్పించిన నిర్మాతలు, ఇతర బృందానికి రెబా మోనికా జాన్ అభినందనలు తెలిపింది.తాజాగా ఓ చాటింగ్ సెషన్ లో కెరీర్ ఆరంభంలో తనకు ఎదురైన కాస్టింగ్ కౌచ్ గురించి మాట్లాడి షాకిచ్చింది. అవకాశాల కోసం వెతుకుతున్న క్రమంలో తనను కమిట్ మెంట్ అడిగారని చెప్పిన రెబా.. కొందరైతే డేటింగ్ కి వస్తావా? అని కూడా అడిగినట్టు తెలిపింది. కొందరు ఎలాంటి భయం లేకుండా ఇలాంటివి అడిగేస్తారని తెలిపింది.రెబా తనదైన అందం, నటన, అద్భుతమైన స్పీచ్ లతో హృదయాలను గెలుచుకుంటోంది. టాలీవుడ్ కోలీవుడ్ సహా మాలీవుడ్ లోను నటిస్తోంది. రెబా కాస్టింగ్ కౌచ్ అనుభవంపై ఓపెన్ అయిన వీడియో క్లిప్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. ఐదేళ్ల క్రితం మీటూ ఉద్యమం ప్రారంభమైనప్పటి నుంచి చాలా మంది కథానాయికలు లైంగిక వేధింపుల గురించి బహిరంగంగా మాట్లాడారు. రెబా మౌనిక ఇప్పుడు ఓపెన్ గా తనకు ఎదురైన వేధింపుల గురించి ప్రకటించింది. అయితే బహిరంగంగా వేదికలపై ఇలాంటి ప్రకటనలు చేసేవారికి ఇటీవల అవకాశాలు తగ్గుతున్నాయ్. అయినా ధైర్యంగా మాట్లాడకపోతే ఎప్పటికీ ఈ పరిస్థితి మారదు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM